# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 25-02-2024 | సంపుటి: 16 సంచిక: 340 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఇక రైళ్లలో స్విగ్గీ ఫుడ్ డెలివరీ

### ఐఆర్‌సీటీసీ కీలక ఒప్పందం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి24: దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ అంటే అతి భారతీయ రైల్వే అని చెప్పక తప్పదు. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. దీని కోసం రైల్వే శాఖ కూడా అన్ని రకాల సదుపాయాలను అందిస్తోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎప్పటి కప్పుడు సదుపాయాలను మెరుగు

మిగతా 2లో..

## స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్,ఫిబ్రవరి24: తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం కొనసాగుతోంది. తాజాగా ప్రణాళిక సంఘాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి






# కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

### ఛత్తీస్‌ఘడ్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఘాటుగా విమర్శలు చేసిన ప్రధాని మోడీ



రాయ్‌పుర్,ఫిబ్రవరి24: కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపులకు కేరాఫ్ అని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని తూర్పారబట్టారు. ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. విక్షిత్ భారత్, విక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా మోదీ రాయ్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'స్వాతంత్య్రం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్పా వేరే విషయంపై ఆలోచించదు. కాంగ్రెస్ నేతలు వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును

మిగతా 2లో..

# జనం నుండి వనంలోకి సమ్మక్క

### జనసంద్రంగా మేడారం జాతర

- అమ్మవార్ల వనప్రవేశంతో దర్శనానికి పోటెత్తిన జనం
- మేడారం మహా జాతర విజయవంతం
- అధికారులు ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క



ములుగు,ఫిబ్రవరి24: సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు శనివారం వన ప్రవేశం చేయనుండడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. . మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్దదె ల శుద్ధి పక్రియ మొదలై 5 నుంచి 6 గంటల మధ్య జరుగుతుంది.... ఈ కార్యక్రమం అయిపోగానే మేడారం మహాజాతర పూర్తయినట్లు గిరిజన పూజారులు అధికారికంగా ప్రకటిస్తారు. బుధవారం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు రాకతో మొదలైన మహాజాతర వన ప్రవేశంతో ముగుస్తుంది. సమ్మక్క,

మిగతా 12లో..



# ధరణిపై కమిటీ వేయండి

- సరైన సూచనలను పరిగణనలోకి తీసుకోండి
- పెండింగ్ దరఖాస్తుల పరిష్కరించండి
- రాష్ట్రవ్యాప్తంగా 2.45 లక్షల పెండింగ్ కేసులు
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- ధరణిపై సీఎం రేవంత్ రివ్యూ సమావేశం
- ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయి
- ముఖ్యమంత్రికి ధరణి కమిటీ నివేదిక

హైదరాబాద్,ఫిబ్రవరి24: ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి

## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

### వీఐపీల డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తాం మంత్రి పొన్నం కీలక ప్రకటన

హైదరాబాద్,ఫిబ్రవరి24: చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించింది. ఈ ఘటన అందరినీ దిగ్భ్రాంతి గురి చేసింది. తన తండ్రి సాయన్న మరణించిన సంవత్సరానికి ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసింది. అయితే ఈ ప్రమాదానికి కారణం. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపటం, అతివేగమేనని పోలీసులు నిర్ధారించారు. కాగా లాస్య నందిత ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇది రెండు కారు ప్రమాదం. శుక్రవారం జరిగిన

మిగతా 12లో..

# సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం

- యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల వేగవంతం
- జాప్యం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వైటీపీఎస్ ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి24: తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభించే దిశగా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వైటీపీఎస్‌లో కీలకమైన ప్రజాభిప్రాయసేకరణ కూడా పూర్తవడంతో పనులు వేగవంతం చేయాలని జెన్‌కో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మిగతా 2లో..

## వచ్చే పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ తిరుగులేని శక్తిగా భారత్

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆశాభావం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24: ఆర్థిక మాంద్యం సమయంలో సైతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలోని ఏకైక దేశం భారతదేశం అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పునరుద్ఘాటించారు. పొరుగు దేశాలైన చైనా, పాకిస్థాన్, శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన గుర్తు చేశారు. బ్రిటన్, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలదీ

మిగతా 12లో..

## పాక్‌పై ఇరాన్ సైనిక దాడి

### రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం

బలూచిస్తాన్,ఫిబ్రవరి24: ఇరాన్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి సైనిక దాడిని నిర్వహించింది.

మిగతా 2లో..

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

### 7మంది చిన్నారులు సహా 15 మంది మృతి

కాస్‌గంజ్,ఫిబ్రవరి24: ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్ జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. పాటియాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్యాగంజ్‌లోని చెరువులో భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 7 మంది చిన్నారులు సహా 15 మంది మరణించారు. ట్రాక్టర్ ట్రాలీలో 30 మందికి పైగా భక్తులు ప్రయాణిస్తున్నారు. ఈ భక్తులందరూ మాఘ పౌర్ణమి సందర్భంగా కదర్‌గంజ్ ఘాట్‌లో గంగాస్నానం చేసి తిరిగి వస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీ ఒక్కసారిగా బోల్తా పడడంతో పెను ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం డీఎం, ఎస్పీ సహా సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా

మిగతా 12లో..



## కాంగ్రెస్ గూటికి డిప్యూటీ మేయర్ శ్రీలత

### బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా

హైదరాబాద్,ఫిబ్రవరి24: జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి.. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ నాయకులు వరుసగా పార్టీని వీడటం గమనార్హం. ఫిబ్రవరి 13న తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని




## టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి24: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది.డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజు రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120

మిగతా 12లో..

# సంపాదకీయం

## కాంగ్రెస్ ఢిల్లీ గులామీని వదులుకోవాలి !

తెలంగాణలో కాంగ్రెస్ విజయం అన్నది కేవలం కెసిఆర్ వ్యతిరేకతతోనే అని కాంగ్రెస్ నేతలు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. అలాగే ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలి. నిర్ణయాలు త్వరితంగా తీసుకుంటూనే.. వాటి అమలును కూడా వేగవంతం చేసుకోవాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను అతిగా ఇక్కడ జోక్యం చేసుకోకుండా చూసుకోవాలి. గత వాసనలు వదిలించుకుంటే తప్ప ఇక్కడి రేవంత్ ప్రభుత్వం నిలదిక్కుకోలేదు. ఇక్కడి నిరుద్యోగ యువత, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఏర్పాటుకు పోరాడారు. ఎందరో ఆత్మార్పణం చేశారు.. వారి పోరాటంతో తెలంగాణ సాకారమయ్యింది. అయితే అది తన ప్రతిభ వల్లనే అని, తను మృత్యుముఖంలోకి వెళ్లి వచ్చానని ప్రకటించుకోవడంతో పాటు, పదేళ్ల పాటు కెసిఆర్ నిరంకుశంగా పాలించారు. విర్రవీగిన పాపానికి మూల్యం చెల్లించారు. దాని ఫలితమే కరిమింగిన వెలగపండులాగా ఇప్పుడు అప్పుల కుప్పలు బయటపడ్డాయి. నాయకుల అవినీతి బయటపడుతోంది. ఈ విషయాలను గుర్తించి ఇచ్చిన హామీల అమలు కోసం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలను పదేపదే పాల్గొనేలా చేయడం వల్ల ప్రజల్లో విమర్శలపాలు కాకతప్పదు. కేవలం ఇక్కడి ప్రజలే తమ హీరోలుగా కార్యక్రమాలతో ముందుకు సాగాల్సి ఉంది. అదే రేవంత్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష కానుంది. మల్లికార్జున ఖర్గే మొదలు, రాహుల్, సోనియా, ప్రియాంకలను పార్టీపరంగా ఢిల్లీకి వెళ్లి కలవడం వేరు..అదే పనిగా వారే ఇక్కడి కార్యక్రమాలను నిర్దేశించేలా చేసుకోవడం వల్ల ముప్పు ఉంటుందని గుర్తించాలి. గతంలో ప్రతిపనికి ఢిల్లీకి వెళ్లిన కారణంగానే కాంగ్రెస్ భ్రష్టుపట్టి, ప్రాభవం కోల్పోయింది. గతానుభవాలను బట్టి నడుచుకోవాల్సి ఉంది. అందుకే తెలంగాణ పాలనలో వారికి దూరంగా నిర్ణయాలు జరగాలి. వారి ప్రమేయం పెరిగితే మొదటికే మోసం జరగగలదు. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఢిల్లీ నుంచి పాలన అన్న విమర్శలు వస్తున్నాయి. రేపటి సిలిండర్, గృహజ్యోతి పథకాలను కూడా ఇక్కడి సామాన్యులతో ప్రారంభించి ఉంటే మరింతగా రేవంత్ ప్రతిభ పెరిగేది. ఎందుకంటే ఇండియా కూటమిలో లుకలుకలు ఇక్కడ ప్రభావం పడకుండా చూసుకోవాలి. అవకాశం వస్తే మింగేద్దామన్న రీతిలో బిజెపి, బిఆర్ఎస్ కాచుకుని ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో తాము 400కి పైగా సీట్లు గెలుచుకుని తీరతామని బీజేపీ ప్రకటిస్తోంది. వారసత్వ రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఉన్నా పెత్తనం సోనియా, రాహుల్‌దేనని తెలిసిందే. ఇప్పటికే కూటమి నుంచి నితీశ్ వైదొలిగారు. నీరసపడిన కాంగ్రెస్ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. యూపిలోని అమేథీని ఇప్పటికే కోల్పోగా, రాయబరేలిలో కూడా విజయం కష్టమే. కాంగ్రెస్ ముక్త రాజకీయాలను మోడీ బలంగా తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కనీసం 50కి పైగా సీట్లనైనా కైవసం చేసుకోగలదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికలను తీసుకుంటే.. కేవలం 44 సీట్లు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. కాంగ్రెస్ స్వతంత్ర భారత సార్వత్రిక ఎన్నికల్లో ఇంత తక్కువ సీట్లను మాత్రమే గెలుచుకోవడం అదే మొదటిసారి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడాకాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడలేదు. 2014లో కంటే కేవలం 8 సీట్లు మాత్రమే అదనంగా గెలుచుకోగలిగింది.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేయడం వల్లే 2019లో 52 సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో సైతం కేరళ, బహుశా తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ గెలుచుకోగల సీట్ల సంఖ్య రెండంకెలలో ఉండటమనేది కష్టమని ఒపీనియన్ పోల్స్ దాదాపుగా అన్నీ ఘోషిస్తున్నాయి. 2014లోనూ, 2019లోనూ కేంద్రంలో బీజేపీ అధికారానికి రావడానికి కాంగ్రెస్ స్వయంకృత రాజకీయాలే కారణం. ఈ నిజాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు త్వరగా గుర్తించాలి. ఇక్కడ కాంగ్రెస్ ముసుగు ఉన్నా ప్రజలు మాత్రం కేవలం కెసిఆర్, బిజెపి వ్యతిరేకతతో గెలిపించారని తెలుసుకోవాలి. అలా తెలుసుకుని తమ రాజకీయాలన్నీ ఉద్యమ పోరాటాల చుట్టూ సాగించాలి. అప్పుడే తెలంగాణలో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఎందుకంటే ఇప్పటికే బిజెపి బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా దేశానికి లాభం లేదని వాదిస్తోంది. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని వాదిస్తోంది. కవితకు సిబిఐ సమన్లు పంపడం ద్వారా బిఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు లేదని చెబుతోంది. కర్నాటక పరిస్థితులు వేరు. తెలంగాణ ప్రజలు వేరు. తెలంగాణలో ప్రజలు సెంటిమెంట్‌కు విలువనిస్తారు. అది చేజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డికి, ఆయనతో పాటు అధికారం పంచుకున్న బృందానికి ఉంది. ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, పోరాటయోధులను ఆలంబనగా చేసుకుని వారి కార్యక్రమాలు సాగాలి. మేధావుల సూచనలు,సలహాలు తీసుకోవాలి. గృహజ్యోతి, సిలిండర్ పథకాలకు కూడా వీరినే హీరోలుగా తీసుకుని అమలు చేయాలి. అంతేగానీ ప్రియాంక రాకవల్ల మైలేజీ వస్తుందని అనుకుంటే పొరపాటే. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరంగా పరిష్కరించే క్రమంలో సొంతంగా నిర్ణయాలు ఉండాలి. అదేపనిగా ఢిల్లీ యాత్రలను మానుకోవాలి. అవసరమైతే లోపాయకారిగా హాట్‌లైన్‌లో మాట్లాడుకోవాలి. అప్పుడే రేవంత్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కెసిఆర్ చేసిన తప్పులను చేయకుండా ముందుకు సాగాలి. అన్ని వర్గాలకు తాము అండగా ఉన్నామని చెప్పడం వేరు..ఆచరించి చూపడం వేరు. రైతుబంధు, కాళేశ్వరం,గొర్రెల పథకంలో దుబారాను, అవినీతిని బయటపెట్టి నిలదీయగలిగితే ప్రజలు హర్షిస్తారు. అదేపనిగా విమర్శలతో కాలం గడిపితే కూడా ప్రజలు ఆదరించారు. ఈ జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగితేనే రేవంత్ రెడ్డి సమర్థమైన సిఎంగా రాణిస్తారు.

# ధరణిపై కమిటీ వేయండి



మొదటిపేజీ తరువాయి..

వారంలోనే అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. లక్షలాది

దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

# సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెంలో చేపట్టిన యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్తు కేంద్రం' ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే వైటీపీఎస్ పనుల పురోగతిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. వైటీపీఎస్‌లో ఉన్నతాధికారులతో ముగ్గురు మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్లాంటులో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది? బొగ్గును తరలించడానికి రైల్వే ట్రాక్ నిర్మాణం పురోగతి, గతంలో చేసిన పనుల్లో బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు, ఇంకా ఎంత మందికి పరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలపై మంత్రులు జెన్‌కో అధికారులతో సమీక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళ్తుంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టిసారించారనీ మంత్రులు చెప్పారు. పలు కారణాలతో ఇప్పటికే జాప్యం చేయడం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడిందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్లాంట్ లో ఉన్న స్కిల్ అండ్ స్కిల్డ్ కలిగిన వారికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్లాంట్ కు అవసరమైన మెటీరియల్ సరఫరా, రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలు శరవేగంగా అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైతే ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రీన్ పవర్ ప్రాజెక్టు పూర్తయి అందుబాటులోకి వచ్చేటప్పటికీ యాదాద్రి థర్మల్ స్టేషన్‌లో విద్యుత్ ఉత్పత్తి జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్లాంట్ పనులు చేపట్టిన ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్‌ఈఎల్ తొలి దశ పూర్తి చేయకపోతే సంస్థకు చెడ్డ పేరు వస్తుందని విషయాన్ని ఆ సంస్థ అధికారులు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు.

# స్పెయిన్‌లో భారీ అగ్నిప్రమాదం

## 14 అంతస్తుల భవనంలో అంటుకున్న మంటలు

### నలుగురు మృతి, మరో 20 మంది గల్లంతు

వాలెన్సియా,ఫిబ్రవరి24: స్పెయిన్‌లోని వాలెన్సియాలో 14 అంతస్తుల భవనంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్టుగా తెలిసింది. మరో 20 మంది గల్లంతయ్యారు.. వారందరి పరిస్థితి ఎలా ఉందోనని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. నివేదికల ప్రకారం, గురువారం సాయంత్రం 5.30 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో దాదాపు 350 మంది భవనంలో చిక్కుకుపోయారు. మంటల నుండి తప్పించుకోవడానికి చాలా మంది అనేక అంతస్తుల నుండి దూకారు. ఈ క్రమంలో భవనం కింద నెట్‌లను ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగిన క్షణాల్లోనే టవర్ అంతటా మంటలు వ్యాపించినట్టుగా సమాచారం. ఆ బిల్డింగ్ నుంచి మరో బిల్డింగ్‌కు మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైరల్ అవుతున్న వీడియోలో ఒక వ్యక్తి బహుళ అంతస్తుల నుండి కిందకు దూకడం కనిపించింది. అతనిని రక్షించడానికి, కింత కొందరు మ్యాట్‌లు ఏర్పాటు చేశారు. మరోవైపు భవనంలోని ఇళ్లలో ఉంటున్న చాలా మంది వ్యక్తులు తమ ఫ్లాట్ బాల్కనీ నుండి సహాయం కోసం అర్థించటం కనిపించింది.



దాదాపు 20 మంది అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పే ప్రయత్నం చేశారు. బలమైన గాలుల వల్ల మంటలు మరింత పెరుగుతున్నాయి.. క్రేన్ల ఆధారంగా ఫైర్‌ఫైటర్లు స్థానికుల్ని రక్షించారు. ఈ ఘటనలో భవనం పూర్తిగా మంటల్లో దగ్ధమైనట్టుగా తెలుస్తుంది. మంటలు అంటుకున్న బిల్డింగ్‌లో 138 ఫ్లాట్లు ఉన్నాయి. దాంట్లో 450 మంది ఇక్కడ నివసిస్తున్నారు. ప్రమాదంలో ఆరుగురు అగ్నిమాపక సిబ్బందితో పాటు మొత్తం 15 మంది గాయపడ్డారు. అయితే వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు చెబుతున్నారు. గల్లంతైన 20 మంది కోసం గాలిస్తున్నామని వాలెన్సియా మేయర్ మారియా జోస్ కటలా తెలిపారు.

# బీజేపీ సొంతగా 370 సీట్లు సాధించలేదు

### వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్
### ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24: లోక్‌సభ ఎన్నికలు ముంచుకువస్తున్నాయి. వచ్చే నెలలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే బీజేపీ మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి బీజేపీనే స్వతహాగా 370 సీట్లను సాధిస్తుందని, ఎన్డీయే కూటమి 400కి మించి సీట్లను గెలుస్తుందని ప్రధాని మోడీతో పాటు కేంద్ర నాయకత్వం చెబుతోంది.ఇదిలా ఉంటే ఓ జాతీయ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 370 సీట్ల సంఖ్య కేవలం పార్టీ కార్యకర్తలకు బీజేపీ నిర్దేశించిన లక్ష్యం మాత్రమే అని అన్నారు. అయితే, ఇది బీజేపీకి ప్రతిష్టాత్మక లక్ష్యమని చెప్పారు. బీజేపీ సొంతంగా 370 సీట్లు గెలువలేదని అన్నారు.కాగా.. బీజేపీ 370 సీట్ల గెలుపుపై అమిత్ షా ఇటీవల వారి వ్యూహాన్ని ప్రకటించారు. ఆర్టికల్ 370ని తొలగించామని అందుకే తాము 370 సీట్లను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన ఆర్టికల్ 370ని 2019లో కేంద్రం తొలగించింది. భారత రాజ్యాంగం, చట్టాలు నేరుగా ఆ ప్రాంతానికి వర్తించేలా బీజేపీ మార్గం సుగమం చేసింది.

# కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

మొదటిపేజీ తరువాయి..

రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు. అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత, మహిళా సాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి డిప్యూటీ మేయర్ శ్రీలత

మొదటిపేజీ తరువాయి..

కలిసిన విషయం తెలిసింది. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌తో అసంతృప్తిగా ఉన్న డిప్యూటీ మేయర్ శ్రీలత రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేతలకు రాజీనామా సమర్పించినట్లు తెలుసుంది. శ్రీలతతో పాటు బీఆర్ఎస్ నాయకులు మరో ఆరు మంది



కాంగ్రెస్‌లోకి చేరనునట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలిచేందుకు శ్రీలత సిద్ధమైనట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికీ.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. త్వరలో వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ చేరనున్నట్లు సమాచారం. ఇక ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి సతీమణి వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ క్రమంలోనే త్వరలో మరింత మంది కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు క్యూ కట్టనున్నారు.

# స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

మొదటిపేజీ తరువాయి..

స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చోటే దక్కని వారికి నామినేటెడ్ పోస్టులను ఖరారు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. వనపర్తి నియోజకవర్గం నుంచి ముందుగా చిన్నారెడ్డి పేరును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చే సమయంలో ఆ సీటును మెఘా రెడ్డికి కేటాయించింది. చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఇస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా స్టేట్ ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ.మూడు రోజుల క్రితమే ఆర్థిక సంఘాన్ని కూడా నియమించింది సీఎం రేవంత్ సర్కార్. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది. కమిషన్ సభ్యులుగా ఎం. రమేశ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలోత్ నెహ్రూ నాయక్‌లను నియమించారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

# ఇక రైళ్లలో స్విగ్గీ ఫుడ్ డెలివరీ

మొదటిపేజీ తరువాయి..

పరుస్తోంది. అయితే రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు నాణ్యమైన ఫుడ్ అందించేందుకు రైల్వే శాఖ చర్యలు చేపడుతోంది. ఐఆర్‌సిటిసి పోర్టల్ ద్వారా రైలు ప్రయాణికులకు ముందస్తుగా బుక్ చేసుకున్న ఆహారాన్ని డెలివరీ చేసేందుకు స్విగ్గితో ఐఆర్‌సిటిసి ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతానికి, బెంగళూరుతో సహా కొన్ని ఎంపిక చేసిన రైల్వే





స్టేషన్లలో ఇది అమలు చేయబడుతుంది. ఈ సర్వీసు ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియదు. ప్రీ-ఆర్డర్ చేసిన ఆహారాన్ని (ముందస్తు-ఆర్డర్ చేసిన భోజనం) డెలివరీ కోసం %వాఘఅస్త్రస్త్రవ%తో చేతులు కలిపినట్లు %×=జుజ% స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి తన ఫైలింగ్‌లో సమాచారం ఇచ్చింది. ఐఆర్‌సీటీసీ ఇ-క్యాటరింగ్ పోర్టల్ ద్వారా ప్రీ-బుక్ చేసిన ఆహారాన్ని సరఫరా చేయడానికి, డెలివరీ చేయడానికి బండిల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (స్విగ్గీ ఫుడ్స్)తో ఐఆర్‌సీటీసీ ఒప్పందం చేసుకుంది. తొలి దశలో నాలుగు రైల్వే స్టేషన్లలో ఈ సర్వీసును ప్రారంభించనున్నట్లు ఐఆర్‌సీటీసీ తెలిపింది.

# పాక్‌పై ఇరాన్ సైనిక దాడి

మొదటిపేజీ తరువాయి..

ఇరాన్ సైనిక బలగాలు ప్రముఖ 'జైష్ అల్ అదిల్' మిలిటెంట్ గ్రూప్ కమాండర్ ఇస్మాయిల్ షాబక్ష్ పాకిస్తాన్ భూభాగంలో హత్య చేశారు. 2012లో ఏర్పాటైన 'జైష్ అల్ అదిల్'ని ఉగ్రవాద సంస్థగా ఇరాన్ గుర్తించింది. గత కొన్ని సంవత్సరాలుగా 'జైష్ అల్ అదిల్' ఇరాన్ భద్రతా దళాలపై అనేక దాడులు జరిపింది. డిసెంబరులో సిస్తాన్-బలూచిస్తాన్‌లోని ఒక పోలీసు స్టేషన్‌పై దాడి చేయగా. దాదాపు 11 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినందుకు



జైష్ అల్-అద్ల్ బాధ్యత వహించాడు. ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యలయాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ పాకిస్థాన్‌లు పరస్పరం దాడులు జరిపాయి. పాకిస్తాన్, ఇరాన్‌ల భద్రతా సహకారాన్ని విస్తరించడానికి పరస్పరం అంగీకరించాయని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఈ ఒప్పందాన్ని పాక్ విదేశాంగ మంత్రి జలీల్ అబ్బాస్ జిలాండ్ అతని ఇరాన్ కౌంటర్ హొస్సేన్ అమీర్-అబ్దొల్లాహియాన్ పాక్ విదేశాంగ కార్యాలయంలో ప్రకటించారు. ఇరు దేశాలు తమ తమ ప్రాంతాల్లో ఉగ్రవాదంపై పోరుకు, పరస్పరం ఆందోళనలు తగ్గించుకునేందుకు అంగీకరించాయని ఆయన తెలిపారు. హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఇప్పటికే ఉద్రిక్త సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.


**CHANGE OF NAME**

I, **AYUB KHAN S/o MD MASTAN (Old Name)** born on 01-02-1973 at Adilabad Earlier was holding Passport No. Y8191031 DT: 12-09-2023 hereby changing my name and henceforth in future I would be Known as **MOHAMMED AYUB S/O MD MASTAN (New name)** HNo. 1-4-370 Masoodnagar, ward 5, Adilabad-504001 Telangana State.

DECLARANT
**MOHAMMED AYUB**
S/o MD MASTAN

Place: Adilabad
Date: 25-02-2024

यूनियन बैंक Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
వావిలాల శాఖ

**బంగారు ఆభరణముల వేలం ప్రకటన**

దిగువ తెలుపబడిన రుణగ్రహీతలు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వావిలాల శాఖ నందు బంగారు ఆభరణాల తాకట్టుపై ఋణము తీసుకొని నిర్ణీత గడువు నందు చెల్లించనందున అట్టి ఆభరణములను తేది: 29-02-2024 గురువారం రోజున మII 3 గంIIలకు బహిరంగ వేలం వేసి అట్టి సొమ్మును వారి బకాయిలకు జమ చేసుకొనుటకు నిర్ణయించడమైనది.

| ఖాతా నెం. | రుణగ్రస్తుని పేరు | గ్రాస్ తూకం (Grams) |
|---|---|---|
| 061816530000609 | చాగంటి ప్రసాద్, ఇ.నెం. 2-95 వావిలాల జమ్మికుంట | 26.80 |
| 061816530000610 | చాగంటి కౌసల్య, ఇం.నెం. 2-95 వావిలాల జమ్మికుంట | 10.80 |
| 061816540000282 | ధార భవాని, ఇం.నెం. 1-50/4/ఎ వావిలాల జమ్మికుంట | 10.70 |
| 061816530000380 | ధార భవాని ఇం.నెం. 1-50/4/ఎ వావిలాల జమ్మికుంట | 21.90 |

**పాల్గొనే వారి యొక్క నియమ నిబంధనలు**

1) వేలం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వావిలాల శాఖ ఆవరణలో జరుపబడును.
2) ఏ కారణము చేత అయినా వేలం నిలిపివేయుట గాని, వాయిదా వేయుటకు గాని బ్యాంకు వారికి సర్వాధికారము కలదు.
3) అమ్మకం అత్యధిక బిడ్డరు పేరిట నిర్ధారించబడును. బిడ్డర్ బిడ్ వేసిన మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలెను.
4) వేలంలో పాల్గొనువారు తేది: 29-02-2024 గురువారం బ్రాంచ్‌లో 10,000 రూII ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనగలరు.
5) వేలం బంగారు నగలు ఎలా ఉన్నవి అలా అనే షరతుపై నిర్ణయించబడును.
6) వేలం పాటలో పాల్గొనువారు ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఓటర్ ఐడి, ఆధార్) కలిగి ఉండవలెను.

గమనిక: ఖాతాదారు బ్యాంకుకు బకాయి పడిన మొత్తాన్ని ఇతర ఖర్చులతో సహా వేలం తేదికి ముందుగా చెల్లించి వారి ఆభరణములను పొందవచ్చును.

సం/- బ్రాంచి మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వావిలాల శాఖ

తేది: 23-02-2024

# క్రీడలు స్నేహ బావా పెంపుదలకు దోహదపడతాయి

**అదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు**



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహ భావ పెంపుదలకు ఎంతో దోహద పడతాయని ఆదిలాబా ద్ పార్ల మెంటు సభ్యులు సోయం బాపూరావు అన్నారు. శని వారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మారుమూల పాట్నాపూర్ గ్రామం లో వాలి బాల్ క్రీడా పోటీలను ఎంపి సోయం బాపూ రావు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పట్నాపూర్ గ్రామంలో శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వాలిబాల్ క్రీడా పోటీ



లను పార్లమెంట్ సభ్యుల సోయం బాపూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోయంబాపూరావు మాట్లాడుతూ చైతన్య యూత్ సభ్యులు గత 24 సంవత్సరాలనుండి గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో పోటీలు నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని, క్రీడా కారులు గెలుపోటములతో సం బంధం లేకుండా ఆటలు ఆడాలని తెలిపారు. ఇందులో సుమారు 90 జట్లు పాల్గొనడం జరిగిందిని నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రాథోడ్ బాపూరావు, బోథ్ జడ్పిటిసి సభ్యురాలు డాక్టర్ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ, ఎంపి టిసి సభ్యుడు జూగాదిరావ్, జి వి రమణ, రాజు యాదవ్, మెస్రం భూ మన్న, గోపాల్, ప్రధానో పాధ్యా యు లు రాములు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర అడిగినందుకు.... రైతులపై ఢిల్లీలో కాల్పులు

**నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించండి**

**కాల్పుల్లో మరణించిన రైతు శుభకరణ్ సింగ్ కు నివాళి**

**బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నల్ల జెండాలతో నిరసన**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)

రైతులకు కనీసం మద్దతు ధర అడిగినందుకు కార్మిక హక్కులను కాల రాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ హర్యానా, పంజాబ్ రైతు లు చలో ఢిల్లీ వెళ్తుంటే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎలాం టి హెచ్చరికలు లేకుండా రైతు లపై కాల్పులు జరపడం వల్ల శుభ కరణ్ సింగ్ అనే 24 ఏండ్ల యువ రైతు మరణించాడని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంతా నాయకులు ఆరో పించారు. ఢిల్లీ లో కాల్పులను నిర సిస్తూ, రైతులపై నరేంద్ర మోడీ ప్రభుత్వ ధమన కాండను విర మించుకోవాలని కోరుతూ విప్ల వ కొమరం భీమ్ భవన్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపం థా) జిల్లా కార్యాలయం ముందర శనివారం నల్ల జెండాలతో ని రసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జగన్ సింగ్ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజా పంథా) జిల్లా నా యకులు జగన్ సింగ్ మాట్లాడుతూ గతం లో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతు లు ఢిల్లీలో సంవత్సరన్నర కాలంగా ఢిల్లీ కేంద్రంగా అనేక ఉద్య మాలు చేసి రైతులకు వ్యతిరేకంగా తీసు కొచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తిప్పికొట్ట గలిగారని, ఈరోజు బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తెరమీదకి తీసుకొచ్చి రైతులకు మద్దతు ధర ఇవ్వ కుండా, వ్యవ సాయ రంగాన్ని మొత్తం కార్పొరే ట్ చేయడం కో సం, రైతులకు నష్టం చేసే విధంగా చట్టాలను తీసుకొస్తుందని, వాటి ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ వస్తున్న రై తులపై నరేంద్ర మోడీ ప్రభుత్వ నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరపడం వల్ల 160 మం దికి పైగా రైతులు గాయ పడ్డారని, ఒకరు మర ణించారని అన్నారు. ఈ దేశానికి రైతే వెన్నుముక -రైతే రాజు అని చెప్పిన పాలకులు రైతులు హక్కుల కోసం అడిగితే కాల్చి చంపడ మే నా రైతు రాజ్యం అని ఆయన ప్రశ్నించారు.



ప్రపంచానికి అన్నం పెట్టే రైతు ఈ రోజు కనీస మద్దతు ధర అడిగితే కాల్పులు జరు ప బడే దౌర్భా గ్యం పరిస్థితికి నెట్ట బడు తున్నారని అన్నారు. ప్రశ్నించే గొంతు కులని, రోడ్లెక్కి న వారిని, నిరసన తెలియజేసి న వారిని, అనేక మందిని జైల్లో నిర్బంధిస్తూ మరోపక్క కాల్చి చంపుతున్నారని అన్నారు. చి కాగో అమరవీరుల సాక్షిగా సా ధించుకున్న హక్కు లు ఏవైతే ఉ న్నాయో ఆ కార్మిక హక్కులని మొత్తం కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ఆదాని, అంబానీలకు తాకట్టు పెట్టి కార్మి కుల మెడలకు ఉరితాడు వే స్తుందని అన్నారు. రైతులు గి ట్టుబాటు ధర అడుగుతే కాల్చి చంపుతున్నారని, మరోపక్క నూతన అటవీ సంరక్షణ నియ మాలను వ్యతిరేకిస్తే ప్రజలను గ్రామాలను కాలి చూపిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను అడిగితే జైల్లో పెడు తున్నారని, ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం అర్థం కావడం లేదని అన్నారు. విద్యార్థుల సిలబస్‌లో కూడా జ్యోతి ష్యం, మతోన్మాద పాటలను తీసుకొ చ్చి వారిమెదళ్లను తుం చి వేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే తీసుకువచ్చిన రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, నూతన అటవీ సంరక్షణ నియమాలను వెనక్కి తీసుకో వాలని, డ్రైవర్లను దెబ్బతీసే హి ట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. శుభ కరణ్ సింగ్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లిం చాలని, రైతుల మీద ప్రయోగిస్తున్న సై న్యాన్ని వెనక్కి పంపా లని, రైతు లతో ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశో క్, వినోద్, రాజు, నితిన్, సా యి, వెంకట్రావు, మూతి రామ్, శంకర్, తదితరులు పాల్గొన్నా రు.

# ముచ్చటగా మూడోసారి మోదీని ప్రధానిని చేద్దాం

**భారత దేశాన్ని ప్రపంచానికి విశ్వగురువుగా మలుచుకుం దాం : కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి**



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)

ముచ్చటగా మూడోసారి మోడీ ని ప్రధానిగా చేద్దామని, భారత దేశాన్ని ప్రపంచానికి విశ్వ గురు వుగా మలుచుకుందామని, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్య క్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్‌చౌక్‌లో శనివారం భార తీయ జనతా పార్టీ విజ య సంకల్ప యాత్రలో భాగంగా రోడ్ షో నిర్వహిం చారు. ఈ సం దర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడు తూ ముచ్చటగా మూడో సారి మోదీజి నాయకత్వానికి మద్దతు తెలపాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. భారత దేశా న్ని విశ్వాగురువుగా నిలపడం లో ఆయన చేస్తున్న కృషికి మనమందరం సంఘీభావం తెలపాల్సిన సమయం ఆసన్న మయిందని తెలిపారు. పోడు భూముల సమస్యల గురించి మాట్లాడింది బిజెపి అని, పేద మధ్యతరగతి, బడుగు బలహీ న వర్గాలకు అందరికీ అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కో సం బిజెపి పార్టీ అనేక రకాలుగా సహాయ సహకారాలు అంది స్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు ఇస్తుందని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ ని ధులతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఎకరాకు కేంద్రం రూ.20000 ఎరువుల సబ్సిడీ ల రూపంలో ఖర్చు పెడుతుంద ని తెలియజేశారు. దిక్సా లకు లుగా పని చేస్తామని, ప్రభు త్వాన్ని కాగజ్ నగర్ ప్రజలు, అదిలాబాద్ జిల్లా ప్రజలు ఆశీ ర్వదిస్తే అదిలాబాద్‌లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి సోయం బాబురా వు, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, జిల్లా అధ్యక్షులు డా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రభారీ రాజమౌళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, అసెంబ్లీ కన్వీనర్ గొల్ల పల్లి వీరభద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం, ఆత్మా రాం నాయక్, అభి నవ సర్దార్, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీని వాస్, భాజ పా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి

**పిడిఎస్ యు రాష్ట్రా నాయకులు వినోద్ కుమార్**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)



విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ పెం డింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కొమరం భీమ్ భవన్ పిడిఎస్‌యు కార్యాల యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శంకు పిడిఎస యు జిల్లా అధ్యక్షుడు సాయికు మార్ అధ్యక్ష త వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభు త్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిం దని అ న్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభు త్వం పెండింగ్‌లో ఉన్న స్కాల ర్షిప్, రియంబర్స్మెంట్ దాదాపు 5500 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయ న్నారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో పెట్టుకొని పెండింగ్ లో ఉన్నటు వంటి స్కాలర్షి ప్‌లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు .ఈ సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యేను సన్మానించిన ఆత్రం భాస్కర్ యువసేన



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)

ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బోజ్జు పటేల్ ని శనివారం ఆది లాబాద్ నియోజకవర్గ పార్ల మెంట్ ఆశావహ అభ్యర్థి ఆత్రం భాస్కర్ యువ సేన సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఉట్నూర్ మండల కేంద్రంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బోజ్జు పటేల్ నివాసంలో ఆది లాబాద్ జిల్లా పార్లమెంట్ ఆశా వహ అభ్యర్థి ఆత్రం భాస్కర్ యువ సేన సభ్యులు ఖానా పూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు ప టేల్ ని మర్యాద పూర్వక కలిసి ఈ సందర్భంగా అదిలాబాద్ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆదిలాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ ఆశావహ ఎంపీ అభ్య ర్థి ఆత్రం భాస్కర్ కి మద్దతు తెలపాలని కోరారు. దీనికి ముందుగా ఎమ్మెల్యేకు శాలు వా కప్పి ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్రం మ హేందర్, సిడాం వెంకటేష్, మ డావి శంభు, ఆత్రం లక్ష్మణ్, ఆ త్రం భీమ రావ్,కోట్నాక్ కోటేష్, దూర్వరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యేను సన్మానించిన ఆత్రం భాస్కర్ యువసేన



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)

ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బోజ్జు పటేల్ ని శనివారం ఆదిలాబాద్ నియోజకవర్గ పార్ల మెంట్ ఆశావహ అభ్యర్థి ఆత్రం భాస్కర్ యువసేన సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఉట్నూర్ మండల కేంద్రంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బోజ్జు పటేల్ నివాసంలో ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఆశా వహ అభ్యర్థి ఆత్రం భాస్కర్ యువ సేన సభ్యులు ఖానా పూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు ప టేల్ ని మర్యాద పూర్వక కలిసి ఈ సందర్భంగా అదిలాబాద్ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆదిలాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ ఆశావహ ఎంపీ అభ్య ర్థి ఆత్రం భాస్కర్‌కి మద్దతు తెలపాలని కోరారు. దీనికి ముందుగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘణంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఆత్రం మహేందర్, సిడాం వెంకటేష్, మ డావి శంభు, ఆత్రం లక్ష్మణ్, ఆ త్రం భీమ రావ్,కోట్నాక్ కోటేష్, దూర్వరాజు, తదితరులు పా ల్గొన్నారు.

# దేశ ప్రగతికి నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిని చేద్దాం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)



దేశ సంరక్షణ కోసం, దేశ ప్రగతి కోసం నరేంద్ర మోడీ ని మూడో సారి ప్రధానిని చేసేందుకు ప్రతీ ఒక్కరూ కలిసి ముందుకు రావాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన విజయ్ సంకల్పయాత్ర లో బాగంగా శనివారం కల్వకుర్తిలో నిర్వ హించిన విజయ సంకల్ప యాత్రలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. మూడవ సారి మోడీ ని ప్రధానిని చేద్దాం అని, దేశం అభివృద్ధి చెందాలన్నా, రామ రాజ్యం రావాలన్నా నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాన మంత్రి కావాల్సిందేనని అన్నారు. పో రాడింది బీజేపీ నాయకులు, జైల్లోకి పోయింది బీజేపీ నాయ కులు కానీ గోతికాడి గుంటనక్క ల్లా కాంగ్రెసోళ్ల ఆరు గ్యారంటీ లు అని ప్రజలను మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలనే ఒక ఆ లోచన కూడా కాంగ్రెస్ పార్టీకి రాలేదు అని అన్నారు. మహి ళలకు 33% రిజర్వేషన్ బీజేపీ తోనే సాధ్యమయ్యి ందని, దేశ శత్రు వులను కట్టడి చేయ డం నరేంద్ర మోడీ కే సాధ్య మయ్యిందని అన్నారు. దేశంలో అంతర్గత శత్రువులను సమూలంగా అంతమొందించిన ఘనత మన నరేంద్రమోడీ దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీకే అరుణ తల్లోల ఆచారి బి జెపి ముఖ్య నాయ కులు పాల్గొ న్నారు.



# జైలు లో ఉన్న నేరస్తులలో మార్పు కోసం స్వయం ఉపాధి పథకాలు

**రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా**

**జైళ్ల శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం**



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)

వివిధ కారణాలతో శిక్షలు అను భవిస్తూ జైల్లో ఉంటున్న నేరస్తు ల ప్రవర్తనలో మార్పు కోసమే స్వయం ఉపాధి పథకాలు చేప దుతున్నట్లు రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ అన్నారు. ఆది లాబాద్ పట్టణంలోని జిల్లా జై లు ఆవరణలో భారత్ పెట్రోలి యం వారి సహకారంతో ఏర్పా టు చేసిన పెట్రోల్ పంప్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ తో కలిసి రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌ మ్యా మిశ్రా, ఐపియస్ శనివా రం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూఆదిలాబాద్ జైలు నందు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఇది రాష్ట్ర జైళ్ల శాఖలో ఏర్పాటు చేయబడిన 30వ పెట్రోల్ పంపు అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఖైదీలకు ఉపాది కల్పించడమే కాకుండా వారు జైలు నుండి విడుదలైన అనంతరం పెట్రోల్ పంప్ లలో ఉద్యోగాలు కూడా ఇస్తున్నా మ ని తద్వారా వారు నేరప్రవృత్తికి దూరంగా ఉండేలా కృషి చేస్తు న్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ మా ట్లాడుతూ ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందిం చేం దుకు, ఖైదీలకు జీవనోపాధి కల్పించేందుకు ఈ పెట్రోల్ బంక్ ను ప్రారం భించుకున్నామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో నేరాలు మరింత తగ్గి జిల్లా ప్ర శాంతంగా మారుతుందని, అదే విధంగా జిల్లా జైలుకు తమ నుండి పూర్తి సహాకారం అంది స్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ యన్. మురళి బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ నడుపుతున్న పెట్రోల్ పంపుల లో నాణ్యమైన పెట్రోల్, పూర్తి ఖచ్చితమైన కొలమానంలో అమ్మబడుతుందని, అందువల్ల నే రాష్ట్రంలో ప్రతియేటా బెస్ట్ పెట్రోల్ పంపులుగా ఎన్నికవు తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జైళ్ల శాఖ డిప్యూటి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ యం. సంపత్, అదనపు యస్.పి., బి. పి. సి. యల్. అధికారులు, జిల్లా జైలు పర్య వేక్షనాధికారి పి. అశోక్ కుమార్, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# దుబాయ్ లో రోడ్డు ప్రమాదం మలక్ చించొలి యూవకుడు మృతి.

నిర్మల్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )

దుబాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాదం లో నిర్మల్ జిల్లా. సారంగాపూర్ మండలం. మలక్ చించొలి గ్రామానికి చెందిన నవీన్ (19) మృతి చెందాడు. ఈ విషయం తెలియగానే శనివారం రోజున సారంగాపూర్ జెడ్ పి టి సి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మలక్ చించొలి గ్రామానికి వెళ్లి నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు, జడ్పీటీసీ వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లోజు నర్సయ్య, మలక్ చించొలి కాంగ్రెస్ నాయకులు దాసరి రమేష్, పడాల నర్సయ్య,హెూటల్ నర్సయ్య,నాయకులురమణ గ్రామ ప్రజలు ఉన్నారు



# న్యాయవాది రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన నారాయణరావు పటేల్



నిర్మల్ ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి )

వేంగ్వాపేట్ మాజీ సర్పంచ్. న్యాయవాది రమేష్ తల్లి ఇటీవల మరణించగా వారిని పరామర్శించిన ముదోల్ మాజీ శాసన సభ్యులు నారాయణరావు పాటిల్ ,మాజీ మార్కెట్ చైర్మెన్ ఆనంద్ రావు పాటిల్ ,మాజీ ఎంపీపీ బోజరం పాటిల్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే , రామ్ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో 'స్వయం పరిపాలన దినోత్సవ' ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా పధానోపాధ్యాయులుగా సుజాత,జిల్లా కలెక్టర్ గా అశ్విని,జిల్లా విద్యాధికారిగా నర్సింగమ్మ, మండల విద్యాధికారిగా రాణి, సర్పంచ్ గా అక్షయ, ఛైర్మెన్ పూజ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా తరుణ్ కుమార్,అఖిల, అమృత ,రేవతి ,రఫీ ,అపర్ణ, లక్ష్మణ్, నాని, శివ ,వైశాలి ,నందకిషోర్ మొదలగు వారు పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులలే ఉపాధ్యా యులుగా మారి తమ తోటి విద్యార్థులకు ఉదయం నుండి ప్రతి తరగతి గదిలో పాఠాలను చక్కగా బోధించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమ విద్యార్థులు పోషించిన పాత్రలను మరియు పాఠశాలలో నిర్వహి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులను ఆనందించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్లు పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విభీషణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి ,వరలక్ష్మి ,అనిల్ రెడ్డి ,బాలరాజ్ ,సురేష్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:

మద్దూరు మండలం"పల్లెర్ల తాండకు "చెందిన "అనిత" తన మొదటి కాన్పు నిమిత్తం కొరకు కొస్గి108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చిరు ,సమాచారం అందుకున్న 108అంబులెన్స్ సిబ్బంది వెంటనే "పల్లెర్ల తాండకు" చేరుకుని , వారిని మద్దూరు ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మధ్యలో పురిటి నొప్పులు ఎక్కుగా రావడముతో టెక్నీషియన్ సహాయంతో అంబులెన్స్ లోనే తాను "ఆడ బిడ్డ'కు అంబులెన్స్ లోనే పురుడు పోసినారు.వారిని వెంటనే దగ్గర లోని మద్దూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అక్కడ ఉన్న వైద్యులు పరీక్షించి తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులుమరియు పేషంట్ బంధువులు అంబులెన్స్ సిబ్బంది" వెంకటేష్- టెక్నీషియన్ , పైలట్ -శంషుద్దీన్ నీ అభినందించారు

## మల్దకల్ శ్రీ స్వయంభూ తిమ్మప్పస్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిది) ఫిబ్రవరి 24 :

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆది శిలాక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఛైర్మన్ ప్రహల్లాద రావు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయం చరిత్ర వివరించారు. అలాగే దేవాలయం నుండి భక్తి మార్గంలో నిర్మించే సిసి రోడ్డు డ్రైనేజీ వరకు 28 మీటర్లు వేస్తే శాశ్వతంగా ఉంటుందని ప్రహ్లాద రావు అదనపు కలెక్టర్ కు తెలుపగా, అధికారులతో మాట్లాడి 28 మీటర్ల సిసి రోడ్డు డ్రైనేజీ వరకు వేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చంద్రశేఖర రావు, తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ టికెట్ సంపత్ కుమార్‌కి ఇవ్వాలి



అలంపూర్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24:

నాగర్ కర్నూలు ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎ.సంపత్ కుమార్ కి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు అధిష్టానాన్ని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని టూరిజం అతిథి గృహంలో శనివారం కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో ఇప్పటికే రెండు పథకాలు అమలు చేస్తుందన్నారు. త్వరలో మరో రెండు పథకాలు అమలు చేయబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాల అమలుపై ప్రజల్లో మంచి స్పందన ఉందని అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ టిక్కెట్టు డాక్టర్ సంపత్ కుమార్ కి ఇస్తే భారీ మెజార్టీతో గెలుపొందడం జరుగుతుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శిశేఖర్,ఉపాధ్యక్షుల రామకృష్ణ,సీనియర్నాయకులుఎల్లన్న పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రయాణాలు చేసే సమయంలో తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలి

- ప్రయాణాలు చేసే సమయంలో అపరిచిత వ్యక్తుల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్ఐ సురేందర్ బాబు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రధాన చౌరస్తాలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రయాణికులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు ,అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణం చేసే సమయంలో తమకు సంబంధించిన విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేందర్ బాబు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రయాణాలు చేసేటప్పుడు లగేజ్ బ్యాగులు, పర్సు, మొబైల్ ఫోన్లు, విలువైన ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయాణం చేసే సమయంలో ఎవరిని నమ్మరాదని, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎవరిపైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్ బాబు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ భరత్, హోం గార్డ్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, ప్రయాణికులు,తదితరులు పాల్గొన్నారు.

# రూ.36 లక్షల రైతుబంధు స్వాహా

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 25 :



రైతుబంధు నిధులను పక్కదారి పట్టించిన ఏఈఓ పైన అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి పైన సమగ్రమైన విచారణ దర్యాప్తు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎడిఓ గోవింద్ నాయక్ కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పి డి ఎస్ యూ రాష్ట్ర నాయకుడు హాలింపాషా మాట్లాడుతూ, జోగు లాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర ఏ ఈ ఓ గా నిధులు నిర్వహిస్తున్న అధికారి రూ.36 లక్షలు పక్కదారి పట్టించి, బినామీ బ్యాంక్ ఖాతా లో జమ చేసుకోవడం అలాగే మండల వ్యవ సాయ శాఖ అధికారి గట్టు మండల ప్రజల అందుబాటులో లేకుండా ఉండడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 64 మంది రైతులకు సంబంధించిన రైతుబంధు డబ్బులు పూర్తిగా బినామీ చేతిలో వెళ్లినట్లు రైతులకు రావలసిన రైతుబంధు నిధులు పూర్తిగా పడకపోవడం జరిగింది. కావున వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రైతు బంధు కేటాయించాల్సిందిగా కోరారు. రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు ఇంకా ఏ గ్రామంలో అయినా జరిగి ఉంటే మండలం మొత్తం పూర్తిగా సమగ్రమైన విచారణ చేసి రైతులకు న్యాయం చేయవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.కార్యక్రమములో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):



కన్న తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిం చాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు శనివారం కల్వకుర్తి మండల పరిధిలో ని మార్చాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, విద్యార్థులందరికీ తన ట్రస్టు ద్వారా ఉచితంగా ఆట దుస్తులను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల ట్రస్టు ద్వారా కల్వకుర్తి నియోజ కవర్గం మొత్తం 168 స్కూల్లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ నిరుపేద కుటుంబాలకు రెండు ఇండ్ల నిర్మాణం చేపట్టాము అంతేకాక కరోనా టైంలో కూడా ఉప్పల ట్రస్టు ద్వారా అనేక సేవలందించామని యువత యువకులని జాబుల కొరకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అనేకమంది విద్యార్థులకు బాసటగా నిలిచామన్నారు అదేవిధంగా మార్చాల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయిన ఇండ్లకు సిమెంటు,స్టీల్ తన సొంత ట్రస్ట్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల వెంకటేష్ అందిస్తానని అన్నారు .భవిష్యత్తులో కూడా మార్చాల గ్రామంలోని నిరుపేదలకు మరియు విద్యార్థులకు అండగా ఉంటానని ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చారు. అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయులు మా స్కూల్లో కంప్యూటర్ క్లాసులు ఏర్పాటు చేయాలని వారిని 20 కంప్యూటర్లు కావాలని కోరగా ఆయన వెంటనే 10 కంప్యూటర్లని మార్చిలో సమకూరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల,శ్రీశైలం గౌడ్, కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, కల్వకుర్తి వైస్ చైర్మన్ షాహీద్,ఎంపిటీసీ సంతోష మల్లేష్ ,మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహ ,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, భారత జాగృతి విద్యార్థి విభాగం అధ్యక్షుడు దారమోని గణేష్,యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,గోపాల్ నాయక్,డొక్క లింగం,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 24 :

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీ, పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈ ఒ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు భీమ్సేన్ చారి, మధుసూదనాచారి, రవి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం వేదమంత్రాల మధ్య నిర్వహించారు. కళ్యాణాన్ని గార్లదిన్నె గ్రామానికి చెందిన మంజుల తిరుమల్ రెడ్డి, హైదరాబాద్ కు చెందిన కసా లక్ష్మి వేణుగోపాల్, చిన్నచింతరేవుల కు చెందిన వర్ల శ్రీనివాసులు, గద్వాలకు చెందిన మేఘన ధర్మతేజ, దన్వాడకు చెందిన మామిళ్ళ మహేష్ కుమార్ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణం చేయించిన వారిని ఆలయ చైర్మన్ ఘనంగా సన్మానం చేశారు. అనంతరం భక్తులకు గార్లదిన్నె గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




కల్వకుర్తి ఫిబ్రవరి24( ప్రజాజ్యోతి)

కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామంలో గత వారం రోజుల క్రింద మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాలయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాల కార్యకర్తకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్సేల్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తెలిపారు అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారి వెంట ప్రతాప్ రెడ్డి రేణు యాదవ్ లక్ష్మారెడ్డి కొండల్రెడ్డి నరేందర్ రెడ్డి కొములయ్య రాములు, సిద్దయ్య మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మానవపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలిగా యు సరస్వతి నరసింహులు

-కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



మానవపాడు, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24.

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం.. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి ఆధ్వర్యంలో శనివారం మానవపాడు మండల కమిటీ వేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దేవేంద్ర పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నాగ శిరోమణి మాట్లాడుతూ.. మానవపాడు మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుగా యు సరస్వతి నరసింహులు ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టెంపుల్ మద్దిలేటి. యు మల్లేష్,యు వెంకటన్న,శేఖర్,జే ప్రభాకర్, బూడిదపాడు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడమే ప్రజా సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం

ఉమ్మడి మహబూబ్ నాగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎ వి ఎన్ రెడ్డి

6గ్యారంటీలు 100 రోజుల్లో అమలు చేయకపోతే ప్రజలే కర్రు కాల్చి వాత పెడతారు

మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందించిన ఘనత ఒక బిజెపి ప్రభుత్వానికి దక్కింది అన్నారు

బిజెపి కేంద్ర నాయకురాలు బంగారు శృతి

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)

కల్వకుర్తి మండలం లోని బిజెపి ప్రజాసంకల్పయాత్ర సందర్భంగా మార్కండేయ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎ విఎన్ రెడ్డి, మరియు బంగారు శృతి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. పేదరికం గణనీయంగా తగ్గి వ్యవసాయం అభివృద్ధి చెందిందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్ట ప్రధాని మోదీ నాయకత్వంలో పెరిగిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వంటి సమర్థుడి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో సుస్థిర ప్రభుత్వం అందించి సుపరిపాలన ఫలితమే అభివృద్ధికి నాంది అని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వంలో 500 ఏళ్ల అయోధ్య రామ మందిరం స్వప్నం సహకారం అయ్యిందని ఉజ్వల పథకం కింద 18.75 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందించిన ఘనత ఒక మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన కింద 80 లక్షల మందికి ఉచిత రేషన్ అందించి పేద



ప్రజలకు కడుపు నింపిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 29 లక్షల కుటుంబాలకు 5 లక్షల వైద్య భీమా అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందని ఇలా ఎన్నో కార్యక్రమాలకు శిఖరం చుట్టి అభివృద్ధిలో ప్రపంచ దేశాల తో పోటీపడుతున్న దేశంగా భారతదేశ నిలుస్తుందని ప్రధాని మోడీ నాయకత్వంలో చంద్రయాన్ 3 ఆదిత్య ఎల్ 1, మంగళయాన్,గగన్ యాను అంతరిక్ష అద్భుతాలు సృష్టించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ లు ఒకటే అని ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని పేద ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదు అని అన్నారు. కోవిడ్ సమయంలో ఆర్థికంగా ఎంతో నష్టపోయినప్పటికీ వ్యాక్సిన్ అందించి ప్రపంచ దేశాలు కూడా నువ్వేరా పోయే విధంగా వ్యాక్సిన్ అందించిన ఘనత ప్రధాని మోడీ ప్రభుత్వానికి దక్కిందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400లకు పైచిలుకు సీట్లను గెలిపించుకొని ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

**మంత్రి జూపల్లి పైన నిప్పులు చెరిగిన తల్లోజు ఆచారి.**

పొద్దు తిరుగుడు పువ్వలే మంత్రి జూపల్లి కృష్ణారావు ఏ పార్టీ అధికారం లో వస్తుందో ఆ పార్టీలో చేరి మంత్రి పదవి దకించుకున్నా జూపల్లి బిజెపిపై అసత్య ఆరోపణలు మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను వంద రోజులో అమలు చేయకపోతే ప్రజలే కర్రు కాల్చి వాత పెడతారని మాపై ఆరోపణలు మాని ఇచ్చిన 6 గ్యారెంటీల పై శ్రద్ధ చూపి ప్రజలకు ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు దుర్గ ప్రసాద్, దిలీప్ చారి, కృష్ణయ్య, బండేలా రామచంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, హరి ప్రసాద్, నరసింహ, అభిలాష్, చందు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కోర్ట్ ఏర్పాటుకై హైకోర్టు జడ్జి రాజేశ్వరరావు పరిశీలన

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)
మహాదేవపూర్ మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో ఆఫీస్ ను హైకోర్టు జడ్జి ఎన్ రాజేశ్వరరావు పరిశీలించారు. మహాదేవపూర్ మండలానికి జూనియర్ సివిల్ కోర్ట్ మంజూరు కాగా సముదాయానికి సంబంధించిన కార్యాలయం మరియు పరిసర ప్రాంతాలను హైకోర్టు జడ్జి



ఎన్ రాజేశ్వరరావు పరిశీలించారు. మహాదేవపూర్ ఎంపీపీ రాణి భాయ్ హైకోర్టు జడ్జికి స్వాగతం పలుకుతూ జూనియర్ సివిల్ కోర్టుకు సరిపడా సముదాయా భవనాన్ని ఎంపీపీ వారికి చూపించారు. తదనంతరం హైకోర్టు జడ్జి ఎన్ రాజేశ్వరరావు పరిసర ప్రాంతాన్ని పరిశీలించి త్వరలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకై సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్టుగా సమాచారం ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా జడ్జి నారాయణ బాబు, ములుగు జిల్లా జడ్జి మరియు కాటారం డిఎస్పి, మహాదేవపూర్ సిఐ,ఎస్సై తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రఘునాథపల్లి బిజెపి మండల అధ్యక్షులుగా పుప్పాల వేణు కుమార్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి)
బిజెపి రఘునాథపల్లి మండల అధ్యక్షులుగా మండలంలోని



మండలగూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ పుప్పాల వేణుకుమార్ గారిని నియమించడం జరిగింది. ఈరోజు డా. ఆరుట్ల దశమంత్ రెడ్డి గారు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ. నా పైన నమ్మకం తో నన్ను బీజేపీ రఘునాథపల్లి మండల అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి గారికి,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి, మరియు సహకరించిన జిల్లా నాయకులకు,రాష్ట్ర నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు . భారతీయ జనతా పార్టీని రఘునాథపల్లి మండలంలో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు

## తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలి

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :
విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని మహాత్మా జ్యోతిబా గురుకుల ప్రిన్సిపాల్ అలుబోజు వెంకటేశ్వర్లు అన్నాడు. శనివారం రోజున గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సర



విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీలు పాపారావు, రాజేందర్, వార్డెన్ అపర్ణ, రవీందర్, శ్రీధర్, సురేందర్, ప్రకాష్, శ్రీవాని, శ్రావణ్, హరీష్, లావణ్య, రాజేంద్రప్రసాద్, మొగిలయ్య, దేవేందర్, ప్రణిత, సురేష్, అశోక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో తిరుగు ప్రయాణమైన భక్తులు

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):
ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు దేశం నలుమూలల నుండి భక్తులు పోటెత్తి వచ్చారు.నాలుగు రోజులుగా మేడారం పరిసర ప్రాంతాలు అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులతో కిటకిటలాడాయి.అయితే శనివారం సమ్మక్క– సారలమ్మ అమ్మవార్లు వనప్రవేశం జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లను



దర్శించుకున్నారు.భక్తులు తిరిగి వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు.భక్తుల తిరుగు ప్రయాణం సందర్భంగా ఆర్టీసి బస్టాండ్ ప్రాంతం లోని క్యూ లైన్లు నిండిపోయాయి.ఇప్పటి వరకు దాదాపు 10వేల ట్రిప్పుల బస్సులు నడిచినట్లు అధికారులు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గుడారాలు, టెంట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.తమ సామాగ్రిని,పిల్లలను చేతిలో పట్టుకొని భక్తులు తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు.

# మైనార్టీలు రాజకీయంగా బలోపేతం కావాలి

### - మాజీ చాంద్రయాన్ గుట్ట కార్పొరేటర్ అంజతుల్లా ఖాన్

మరిపెడ,ఫిబ్రవరి24(ప్రజా జ్యోతి)
మైనార్టీలు రాజకీయంగా బలోపేతం కావాలని, అంతా కలిసి ఏకతాటిపై ఉంటూ తమ హక్కుల సాధనకు, దేశంలో తమ ఉనికిని కాపాడుకునేందుకు కృషి చేయాలని మజ్లిస్ బజావో తెహరిక్ పార్టీ (ఎంబీటీ) చీఫ్ జనాబ్ అంజతుల్లా ఖాన్ సూచించారు. శనివారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఓ కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో మరిపెడ మండల కేంద్రలోని మదర్స ఏ ఇస్లామీయ రౌజతుల్ బనాత్ బాలికల మదర్సా ను సందర్శించి మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో మైనార్టీల పట్ల ఏర్పడుతున్న పరిస్థితుల గురించి వివరించారు. అన్ని వర్గాల వారు అన్ని రంగాల్లో తమ తమ ఉనికిని చాటుతూ ముందుకు సాగుతున్నారని, కానీ ముస్లిం మైనార్టీలు కొన్ని రంగాలకే పరిమితమవుతున్నారన్నారు. వ్యవస్థలోని చట్టసభల్లో, ప్రాదేశిక సభల్లో, చిన్న, పెద్ద పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మైనార్టీలు రాజకీయంగా బలోపేతం కావాలని, రాజ్యాధికారం ద్వారానే మైనార్టీల సమగ్ర అభ్యున్నతి సాధ్యపడుతుందన్నారు. అదే విధంగా నేటి సాంకేతిక యుగంలో మైనార్టీల పట్ల పెరుగుతున్న వివక్షనుంచి భద్రత కల్పించుకోవటానికి, తమ వర్గాన్ని కాపాడుకోవటానికి న్యాయ వ్యవస్థ, చట్ట వ్యవస్థపై పూర్తి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక ఇంటి నుంచి న్యాయ శాఖ వైపు ఓ విద్యార్థి దృష్టి




సారించాలన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమ సమయంలో మైనార్టీలు ముందు వరుసలో ఉండి పోరాడారని, స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ముస్లింలు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో హైదరాబాద్ నుంచి కన్నా రూరల్ ప్రాంత మైనార్టీలు తెలంగాణ ఏర్పాటుకు పోరాడారని గుర్తు చేశారు. నేడు అదే ఉద్యమ స్ఫూర్తితో చట్టసభల్లో మైనార్టీలకు సముచిత న్యాయం లభించేవరకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యూత్ లీడర్ అఫ్ఫాన్ ఉల్లా ఖాన్, మదర్స ఏ ఇస్లామీయ రౌజతుల్ బనాత్ బాలికల మదర్సా ప్రిన్సిపల్ మౌలానా సాధిక్,వైస్ ప్రిన్సిపాల్ సాజిద్,హుస్సేమీ, ఉపాధ్యాయుడు మౌలానా అబ్దుల్ జబ్బార్, జామా మస్జిద్ యూత్ అధ్యక్షుడు షేక్ సబ్దార్, సయ్యద్ లతీఫ్, ఖాజా పాషా, అబ్దుల్ సత్తార్, మహబూబ్, రెగ్సీన్ మహమూద్, గౌస్, రహమాన్, బాషిత్ ఖాన్, జాకీర్, అఫ్సర్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర కోసం నిరంతరం కష్టపడ్డ అధికారులు,మీడియాకు కృతజ్ఞతలు

- జాతరకు అత్యధిక నిధులిచ్చిన ముఖ్యమంత్రికి,ఉప ముఖ్యమంత్రికి, మంత్రులకు,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- దేవాదాయ మంత్రి కొండా సురేఖకు, రవాణా శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- మీడియా సమావేశం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క




మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):
తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర కోసం నిరంతరం కష్టపడ్డ అధికారులు,మీడియాకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.మేడారం జాతర చివరి రోజు సందర్భంగా మేడారంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్, ఎస్పి,ఇతర 20 శాఖల అధికారులు జాతర ఏర్పాట్లకు కష్టపడ్డారు. వార్తలను ఎప్పటికపుడు బయట ప్రపంచానికి చేరవేసిన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వరదల వల్ల మేడారం రోడ్లు భవనాలు మునిగిపోయాయి.తక్కువ టైంలో వాటినిమరమ్మతులు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం.ఏషియాలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద జాతర మేడారం జాతర అని అన్నారు.శనివారం మధ్యాహ్నం వరకే కోటి 35 నుండి కోటి 45 లక్షల భక్తులు వచ్చినట్టు ప్రాథమిక అంచన వేశామని తెలిపారు. రవాణా శాఖ 6000 బస్సులను నడిపింది. శుక్రవారం సాయింత్రం వరకు 12 వేల ట్రిప్పులు నడిచాయని,10 నుండి 12 కి.మీ వైశాల్యంలో ఇంత మంది రావడం ఈ ప్రాంత బిడ్డగా గర్వకారణం.ఎండ తీవ్రత ఉన్నా రద్దీ తగ్గలేదని, సాయంత్రం వనప్రవేశం ఉన్న ఇంకా గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ కొనసాగుతోందని పేర్కొన్నారు.మేడారం వచ్చిన భక్తులందరికీ తల్లుల దర్శనం అయ్యేంతవరకు అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు.జాతర లో 5090 మంది పిల్లలు తప్పిపోయారని,ఇప్పటికే 5062 పిల్లలను వారి కుటుంబాలకు అప్పగించామని, మిగిలిన పిల్లలు సురక్షితంగా ఉన్నారని తెలిపారు.వారి కుటుంబ సభ్యులు జంపన్న వాగు దగ్గర ఉన్న మిస్సింగ్ పాయింట్ దగ్గరకు రావాలని సూచించారు.జాతరలో లోటుపాట్లు ఉంటే స్వీకరిస్తామని,రానున్న 2026 మేడారం మహా జాతరకు సరి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శభరీష్,అదనపు కలెక్టర్ శ్రీజ,ఐటిడిఏ పిఓ అంకిత్, ఈఓ రాజేంద్రం తదితరులు ఉన్నారు

# రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నీ పలువురి ఇండ్లలో చోరీ

రఘునాథపల్లి, ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి)

రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన పర్వత యాదగిరి తండ్రి పేరు సత్తయ్య అను వ్యక్తి 21-2-2024 రోజున తన భార్య విజయతో కలిసి మేడారం సమ్మక్క సారక్కకు మొక్కులు చెల్లించడానికి ఇంటికి తాళం వేసి వెళ్లి తిరిగి ఈరోజు ఉదయం 10 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తన ఇంటికి వేసి ఉన్న తాళాలు పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉన్నాయి లోపలికి వెళ్లి చూడగా ఇంటిలో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 25 గ్రాముల బంగారు నెక్లెస్ రెండు జతల వెండి పట్టగొలుసులు ఒక జత వెండి కాళ్ళ కడియాలు సుమారు 320 గ్రాములు వీటి మొత్తం విలువ 1,74,000 ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి యొక్క తాళం పగలగొట్టి బీరువాలో ఉన్నవి ఎత్తుకెళ్లినారని అలాగే తన ఇంటి తో పాటు ఇదే గ్రామానికి చెందిన వరదాటి భాస్కర్ అన్నపురెడ్డి శ్రవణ్ కుమార్,అన్నపురెడ్డి సతీష్, అన్నపురెడ్డి రేణుక మరియు అన్నపురెడ్డి యాదమ్మ ఇళ్లల్లో కూడా దొంగతనం చేసినారని. దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని ఎస్సై తెలిపినారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి)
రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ కుమారుడైన రాకేష్ రెడ్డి మౌనికల వివాహానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, నాయకులు చెంచు రమేష్, వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆశాల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత

### - మీ సమస్యలు నాకు తెలుసు సిఎం దృష్టికి తీసుకెళ్తానన్న మంత్రి సీతక్క

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):

మేడారం మహాజాతరలో గత ఐదు రోజులుగా ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపు లల్లో డ్యూటీ చేస్తున్న ఆశావర్కర్స్ శనివారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఆశాల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కమిటి బాద్యులు చింత నాగమణి, కొమురం శ్రావ్యలు మాట్లాడుతూ..గతప్రభుత్వం ఆశాలను పారితోషికాల పేరుతో ఆశాల శ్రమను కాలరాసిందని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో పనిని బట్టి పారితోషికాల పద్ధతిని రద్దుచేసి 18వేలరూపాయలు ఫిక్స్ చేయాలని,హెల్త్ కార్డులు,ప్రమాద భీమా,అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.అర్హత ఉన్నా ఆశాలను ఏఎన్ఎం పోస్టుల్లో మొదటి ప్రయారిటి ఇవ్వాలన్నారు.ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు అందించాలని కోరారు. తక్షణమే ముఖ్యమంత్రితో ఆశాల సమ్మేళనం ఏర్పాటు చేసి సమస్యల పరిస్కారం కొరకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మీ సమస్యలు అన్ని నాకు తెలుసు ముఖ్యమంత్రితో చర్చిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రభావతి.చంద్రవతి,అమరావతి,అనిత,వజ్ర,సత్యవతి,సుజాత,నాగమణి,విజయ,సరిత,యశోద,రమాదేవి,కవిత,రజితతో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## దేవరుప్పుల బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా కాసాని సత్తయ్య యాదవ్

దేవరుప్పుల, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):–
మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కాసాని సత్తయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి చేతుల మీదుక నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడిగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)
మహాదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో కీ.శే.శ్రీపాద రావు తనయుడు, ఐటి పరిశ్రమల శాఖ మరియు శాశన సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ



శ్రీధర్ బాబు, సోదరుడు శ్రీను బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## తోటి మిత్రుల ఆర్థిక చేయూత

చిట్యాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 24,
మండల కేంద్రంలోని రామ్ నగర్ కు చెందిన మైదం సురేష్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృత్యువాత పడ్డాడు. కలసి చదువుకున్న తోటి మిత్రులు 1988-89 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థులు 11 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ



సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శృంగారపు రంగాచారి, పాసికంటి మల్లేశం, గాజుల రమేష్, దేశెట్టి రాజు, జీవివి ప్రసాద్ రెడ్డి, కట్ల సదయ్య, బుర్ర కుమారస్వామి, ముప్పిడొజు బిక్షపతి, ప్రభాకర్, పుట్టకోక్కుల రవీందర్, శ్రీపతి కృష్ణమూర్తి, దువ్వల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 7 కోట్ల రూపాయలతో రోడ్డు పనిని ప్రారంభించిన, జి ఎస్ ఆర్

శాయంపేట ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :
మండలంలోని కొప్పుల గ్రామం నుండి పరకాల వరకు 7 కోట్లతో నిర్మించబోయే రోడ్డుపనిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ టి ఎస్ డి ఎఫ్ నుండి మంజూరైన నిధులతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. వీలైనంత త్వరగా పని పూర్తి చేసి ప్రజలకు మెరుగైన



సేవకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి పరకాల మాజీ ఏఎంసీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏరుకొండ శంకర్ నిమ్మల రమేష్ రవి రామ్ రెడ్డి తిరుపతిరెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు జడ్జి

కాళేశ్వరం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)
శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్ రావు కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు.వారికి ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు,వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములతో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు జడ్జీలు, కోర్టు సిబ్బంది మరియు డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాజేశ్వర్ రావు, కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శంకర్ పై దాడి అమానుషం

**డీజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య**

తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ శంకర్ పై దాడి అమానుషమని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర





కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కొరకు కృషి చేయనప్పటికీ, ప్రజల సమస్యలను తమదైన శైలిలో పరిష్కరిస్తున్న తరుణంలో కొందరు గుండాలు కావాలని బెదిరింపులకు గురి చేస్తూ, శంకర్ జర్నలిస్టుపై దాడి చేయడం హేయమైన చర్య దీన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డి జె ఎఫ్ జిల్లా నాయకులు పోలెపాక రామచంద్రు, మండల అధ్యక్షులు ఇరుగు సైదులు, తడక మల్ల రమేష్ తడకమల్ల సురేష్, ఎండి మజీద్, ఆకార ఎల్లయ్య , అండెం సైదులు ,షేక్ దస్తగిరి, రచ్చ నవీన్, కొండగడుపుల శ్రీకాంత్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్‌లో చిరు సందడి

-అనుములలో చిరంజీవి విశ్వంభర షూటింగ్
-మెగాస్టార్ చిరంజీవి 156వ చిత్రం విశ్వంభర మూవీ

నిడమనూరు,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): యువీ క్రియేషన్స్ సమర్పించిన వశిష్ట దర్శకత్వంలో "పద్మభూషణ్", 'డాక్టర్' "మాజీ కేంద్ర మంత్రి వర్యులు",తెలుగు ప్రజల అభిమాన హీరోమెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమా షూటింగ్ శనివారం అనుముల మండలంలోని పాలెం స్టేజి సమీపంలోని వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్‌లో సినిమా షూటింగ్ నిర్వహిస్తున్నారు. రైస్ మిల్లులో హమాలీలు



ధాన్యం దిగుమతి చేసే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఉదయం 8 గంటలకే సినిమా షూటింగ్ మొదలు కావడంతో మెగాస్టార్ చిరంజీవి షూటింగ్ కార్యక్రమాల్లో మునిగిపోయారు. ఈ సినిమా మెగాస్టార్ చిరంజీవికి 156వ చిత్రం. విశ్వంభర సినిమాలో హీరోయిన్‌గా త్రిష నటిస్తున్నారు. రైస్ మిల్లులో జరిగిన షూటింగ్ కార్యక్రమాల్లో చిరుతో పాటు ప్రముఖ ఆర్టిస్టులైన రాజా రవీంద్ర, హర్షవర్ధన్ , వెన్నెల, కిషోర్, జబర్దస్త్ ఫేం చమ్మక్ చంద్ర, ప్రవీణ్, రోహన్ , అకుల్, కుసుం , ఆర్టిస్టులు తదితరులు,పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం జడ్పీ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సుపరిపాలన దినోత్సవం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా , ప్రజా ప్రతినిధులుగా విధులు నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా ఎం మేఘన, కలెక్టర్ గా ఎం దీక్షిత, జిల్లా పరిషత్ చైర్మన్ గా డి ప్రణవి, ఎంపీగా జే షారోన్, ఎమ్మెల్యేగా ఎస్ అభిలాష్, ఎమ్మెల్సీగా నవ్య, డీఈవోగా ఎం అక్షయ, ఎంపీపీగా బి మానస, ఎం ఈ ఓ గా సిహెచ్ సోనిక,



సర్పంచుగా బి మానస, ప్రధానోపాధ్యాయురాలుగా ఎం అశ్విత లు వ్యవహరించారు. సుపరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా జక్కలి రాజు యాదవ్

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి) : బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన జక్కలి రాజు యాదవ్ నియామకమయ్యారు. శనివారం ఆయనను ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఈ నియామకాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్ రెడ్డి, దోనూర్ వీరారెడ్డి, జిల్లా నాయకులు సూరపల్లి శివాజీ బచ్చనగోని దేవేందర్ లింగయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండేళ్లలో మరింత వేడెక్కిన సూర్యుడు ..2025లో ఏం జరుగుతుందో?

నిడమనూరు, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): గత రెండేళ్లతో పోల్చితే ప్రస్తుతం సూర్యుడు మరింత వేడెక్కాడని, ఈ మండుతున్న నక్షత్రం సౌర మంటలను వెదజల్లుతోందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో దీని కారణంగా భూగోళంపై వాతావరణం మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. తాజాగా సోలార్ ఆర్బిటర్‌లో వచ్చిన మార్పులకు సంబంధించిన రెండు క్లోజప్ ఫొటోలను విడుదల చేశారు. సూర్యుడి ఉపరితంలో మంటలు వెదజల్లుతున్నట్లు ఈ ఫోటోస్ఫియర్ సౌర కార్యకలాపాలను బట్టి తెలుస్తోంది.

-1843 నుంచి ప్రారంభం...

సౌర్య వ్యవస్థకు సంబంధించి సూర్యుడిపై యాక్టివిటీస్‌ను తెలుసుకునే ప్రయత్నం 1843 నుంచే జరుగుతోంది. అప్పట్లో శామ్యూల్ స్వాబే అనే సైంటిస్టు17 సంవత్సరాలు వేరియేషన్ ఆఫ్ సన్‌లైట్స్‌ను అంచనా వేయగలిగాడు. ఇది సోలార్ సైకిల్‌ను అర్థం చేసుకోవడంలో దోహదపడింది. ఇక నాటి నుంచి సన్‌స్పాట్స్ సైకిల్స్ గురించి, సౌర తుఫానుల ఫ్లో గురించి శాస్త్రవేత్తలు రెగ్యులర్‌గా గమనిస్తూ వస్తున్నారు. మరోమారు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ఫిబ్రవరి 10, 2020న తన సోలార్ ఆర్బిటర్‌ని ప్రారంభించింది. సూర్యుడి యొక్క ధ్రువ ప్రాంతాలను అన్వేషించడం, 11 సంవత్సరాల



సౌర చక్రాన్ని ఏది నడిపిస్తుందో అర్థం చేసుకోవడం లక్ష్యంగా ఇది పనిచేసింది.

-మరో రెండేళ్లలో ఏం జరుగుతుందో

తాజాగా సూర్యుడి వాతావరణంలో జరుగుతున్న తీవ్రమైన మార్పులను ప్రస్తావిస్తూ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సైంటిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. 'సూర్యుడు ఎంతలా మారిపోయాడో చూడండి" అంటూ రెండు చిత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు 2019లో లిటిల్ యాక్టివిటీస్‌లో ఉన్న సౌర కార్యకలాపాలు నెమ్మదిగా పెరుగూ వస్తున్నాయని పేర్కొన్నారు. 2021 ఫిబ్రవరి నుంచి 2023 అక్టోబర్ వరకు గమనిస్తే సూర్యుడిపై సౌర మంటలు విస్తరించాయని, 2025 ఈ పరిస్థితి మరింత పెరగవచ్చని చెప్తున్నారు. దీనికారణంగా భూ వాతావరణం గతంతో పోల్చితే మరింత వేడెక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు.హో

# రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి-సీపీఎం

నిడమనూరు,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి రైతుల ను ఆదుకొని ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణమాఫీ పేరిట కాలయాపన సరైంది కాదన్నారు.ఎన్నికల సందర్భంగా రైతులకు రుణాలు ఎవరు చెల్లించవద్దని ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. నేడు ఇంతవరకు రుణమాఫీ పై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో బ్యాంక్ అధికారులు గ్రామాలలో రైతులను రుణాలు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని తెలిపారు. ఒక పక్క వర్షాలు లేక పంటలు ఎండిపోయి వేలాది రూపాయలు పెట్టి సాగు చేస్తున్న పంటలు కూడా నీరు లేక ఎండిపోతున్న తరుణంలో బ్యాంక్ అధికారులు వచ్చి రుణాలు చెల్లించాలని నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.గ్రామాలలో రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని, సహకార సంఘాలలో రైతులు తీసుకున్న అప్పులు చెల్లించాలని, వడ్డీలు వసూలు చేసి సిబ్బంది జీతాలు తీసుకోవాలని జిల్లా బ్యాంక్ ఉన్నతఅధికారులు ఒత్తిడి చేయడంతో మండలాల్లో కిందిస్థాయి సిబ్బంది గ్రామాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు.బ్యాంక్ అధికారుల ఒత్తిడలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.పంటలు లేక ప్రజలు అల్లాడుతుంటే బ్యాంక్ అధికారులు అప్పులు చెల్లించాలంటూ నోటీసులు పంపడం సరైంది కాదని, ప్రభుత్వమేమో ఒకపక్క ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికీ, బ్యాంక్ అధికారులు రైతులను ఒత్తిడి చేయడం చూస్తుంటే దూడను పాలు తాగమని , బర్రెను తన్నమని చెప్పినట్లుగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని బ్యాంక్ అధికారులను కట్టడి చేస్తూ , రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి రైతులను



ఆదుకోవాలని, లేకుంటే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులుకోమండ్ల గురువయ్య,కుంచెం శేఖర్, కోదండ చరణ్ రాజు, ముత్యాల కేశవులు, తదితరులు, పాల్గొన్నారు.

# పెళ్లికి సిద్ధమవుతున్నారా...

**-వారం ముందు నుంచి వీటిని దూరం పెట్టండి**

నిడమనూరు,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): ఎళ్లి కుదిరిన తర్వాత , పెళ్లి పీటలపై అందంగా కనిపించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తారు. అయితే, మీరు మీ ఆహారంలో జాగ్రత్తగా ఉండకపోతే, మీరు మీ ముఖానికే కాకుండా మీ శరీరానికి కూడా హాని కలుగుతుంది. అందుకే పెళ్లికి ఒక వారం ముందు నుంచి కొన్ని ఆహారపదార్థాలు తినకూడదని నిపుణులు అంటున్నారు. అందుకే పెళ్లికి ముందు ఏం తినాలో... ఏవి తినకూడదో " ప్రజాజ్యోతి "ప్రత్యేక కథనం మీ కోసం అందిస్తుంది.

-మసాలా ఆహారాలు :స్పైసీ ఫుడ్స్ రుచికరంగా ఉంటాయి. కానీ అవి శరీరానికి అంతగా ఉపయోగకరం కావు. వివాహ సమయంలో స్పైసీ ఫుడ్ తినడం వల్ల కడుపులో మంట, కడుపు నొప్పి వస్తుంది.

-కాఫీ:పెళ్లి సమీపిస్తున్న కొద్దీ వివిధ వివాహ



వేడుకల్లో టీ, కాఫీలు ఎక్కువగా తాగుతుంటారు. కానీ వీటిని తాగొద్దని నిపుణులు చెబుతున్నారు. కాఫీ, టీలు తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ పెరుగుతుంది. దీంతో పాటు కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. అందుకే పెళ్లికి వారం రోజుల ముందు కాఫీని దూరం పెట్టమని చెబుతున్నారు.

-పాలు:పాలు శరీరానికి తగినంత శక్తిని అందిస్తాయి. ఇదిలా ఉండగా పాలు తాగడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుందని వైద్యులు చెబుతున్నారు. కావున వివాహానికి 10 రోజుల ముందు పాలను దూరం పెట్టడం మంచిది.

-బీన్స్:బీన్స్‌లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. అయితే పెళ్లి ముహూర్తం దగ్గర పడుతున్నప్పుడు వీటిని తినకుండా ఉండటమే మంచిది. ఎందుకంటే బీన్స్ తింటే ప్రొటీన్ లభిస్తుంది. కానీ జీర్ణించుకోవడం కష్టం అవుతుంది.

# మోడల్ స్కూల్ కు వెళ్లే దారి ప్రమాదకరం

- **జరగరానిది జరిగితే విద్యార్థుల ప్రాణాలకు పెను ప్రమాదం**
- **దారి అస్తవ్యస్తంగా ఉండటంతో బస్సు రాకపోకలకు అంతరాయం**
- **నిత్యం ప్రాణాలతో చెలగాటం**
- **మోడల్ స్కూల్ కు రోడ్ వేయాలని విద్యార్థినీ,విద్యార్థులు అభ్యర్థన**

మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి మఠంపల్లి ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారి అస్తవ్యస్తంగా ఉండటంతో ఆటోలు,సైకిల్ ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంజలిపురం వెళ్ళు ప్రధాన రోడ్ నుండి షుమారు 800 మీటర్లు ఉన్న మట్టి రోడ్ సక్రమంగా లేకపోవడంతో ప్రమాదానికి గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. మా భవిష్యత్తు గురించి వీలయినంత త్వరగా రోడ్ మరమ్మతులు చేపట్టి రోడ్ వేయాలని విద్యార్థులు కోరారు. స్థానిక



నాయకులు శ్రద్ధ వహించి రోడ్ కోసం ప్రయత్నించాలని కోరారు.

# విద్యార్థుల శ్రేయస్సు కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం ద్వారా వారి అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు . శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మాథ్స్ సైన్స్ స్టడీ మెటీరియల్ పి.ఆర్. ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదివి విద్యలో రాణించాలని రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆయన కోరారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండు రంగా రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ తయారుచేసి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వేంకటేశ్వర రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- **పెరుగుతున్న అంచనాలతో ఖజానా పై అదనపు భారం ఆందోళనకరం**
- **స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
- **ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

నల్లగొండ పిబ్రవరి 24(ప్రజాజ్యోతి): యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కమల్లు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్టును సందర్శించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందుగా థర్మల్ పవర్ స్టేషన్లో స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, అధికారులు, కాంగ్రెస్ నేతలు మంత్రుల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రాజెక్టు పురోగతిపై చక్కటి ప్రజెంటేషన్ ఇచ్చినందుకు డిప్యూటీ సీఎం అధికారులను అభినందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుతం మంత్రులుగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ఈ ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉందని గతంలో వీరిద్దరూ ఎంపీలుగా ఉన్న క్రమంలో ప్రాజెక్టు పురోగతికి కృషి చేశారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికి ఇద్దరు మంత్రుల సంపూర్ణ సహకారం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రెండుసార్లు ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంచడంతో బడ్జెట్ భారీగా పెరిగిందని ఫలితంగా రాష్ట్ర ఖజానాకు భారంగా మారిందని, ప్రజలకు ఆందోళన కలుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయకపోతే మోయలేని భారంగా మారుతుంది అన్నారు. అందుకే పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాం, ఈ క్రమంలోనే థర్మల్ పవర్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. గతంలో హైదరాబాదులో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉన్న స్కిల్డ్, అన్ స్కిల్డ్ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న అన్ స్కిల్డ్ లేబర్ ఎక్కడి నుంచి వస్తున్నారు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత స్థానికులకే అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరితగతన ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఒక వ్యవస్థను, ఓ సమర్థమైన అధికారిని నియమించుకోవాలని సూచించారు. రోడ్లు, రైల్వే వంటి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారి మంత్రులతో, ఉన్నత స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటారని సూచించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు ఓ పాలసీని రూపొందించాలని అధికారులు భావిస్తే అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన ఎల్లవేళలా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక విద్యుత్తు రంగాల వైపు వెళుతున్నారని వివరించారు. సోలార్, హైడ్రో, విండ్ ఎనర్జీ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాలు విస్తృతంగా పెరుగుతున్నాయి, అవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలోపు యాదాద్రి థర్మల్ పవర్ పనులు పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వం యాదాద్రి, భద్రాద్రిలో థర్మల్ వైపు ముగ్గు చూపిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్తు తక్కువ ధరకు, కాలుష్యరహితంగా అందుబాటులోకి వస్తుందన్నారు. బీహెచ్ఈఎల్ పేరున్న ప్రభుత్వ రంగ సంస్థ యాదాద్రి పనులు త్వరగా పూర్తి చేయకపోతే ఆ సంస్థకు చెడ్డ పేరు వస్తుందన్న విషయాన్ని సంస్థ అధికారులు, ఇంజనీర్లు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. పాత ప్రభుత్వం ఆలోచనలు, అలవాట్లు పద్ధతులు మార్చుకోకపోతే ప్రాజెక్టు వ్యయం పెరిగి ప్రతి రూపాయి రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారుతుంది అన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన ముడి పదార్థాలు అందించేందుకు మైనింగ్ కార్పొరేషన్ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. అవసరమని భావిస్తే వారితో సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఈ ప్రాజెక్టు సంపద రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడాలి ఏ కొందరి వ్యక్తుల పరం కాకూడదన్నారు. ఈ ఆశయం నెరవేర్చే క్రమంలో అధికారులు ఎటువంటి బెదిరింపులకు లొంగాల్సిన పని లేదన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు 24/7 తనతోపాటు సీనియర్ మంత్రులు, అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కనిపిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రాజెక్టు పురోగతి పనుల గురించి ప్రశ్నించగా ఏడాది సెప్టెంబర్ లో రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్తు పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేస్తామనీ, మార్చి 2025 నాటికి మొత్తం ఐదు యూనిట్ల ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెస్తామని వివరించారు. ప్రాజెక్టు ద్వారా వచ్చే కాలుష్యం, కలుషితనీరు మూలంగా స్థానికులకు ఎదురయ్యే ఇబ్బందులు వాటి పరిష్కారానికి తీసుకునే మార్గాల గురించి డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న నేపథ్యంలో



జీరో పర్సెంట్ ధూళి బయటికి వెళ్లకుండా నిర్మాణం జరుగుతుందని వివరించారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే బూడిద ఆధారంగా ఇతర ప్రాంతాల్లో పలు ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎప్పటికప్పుడు బూడిదను ఇతర ప్రాంతాలకు విక్రయిస్తామన్నారు. స్థానికంగా వినియోగించే నీటిని తిరిగి శుద్ధి చేసి ప్రాజెక్టు అవసరాలకే వినియోగిస్తామని తెలిపారు.

స్థానికంగా ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న రుణాలు వాటి వడ్డీ రేట్ల గురించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రశ్నించారు. కమర్షియల్ బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేటు ఉంటే దానిని తగ్గించాలని కోరే అవకాశం ఉందని ఎంపీగా పనిచేసిన సమయంలో తనకు ఆ అనుభవం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి కారణాలను మంత్రి ఉత్తమ్ అడిగి తెలుసుకున్నారు. కరోనా మూలంగా ఆరు నెలలపాటు పనులు నిలిచి ఇతర రాష్ట్రాల కార్మికులు స్వస్థలానికి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. స్థానికంగా ఏ గ్రేడ్ కు చెందిన బొగ్గును వినియోగిస్తారు ప్రస్తుతం సింగరేణిలో వినియోగిస్తున్న బొగ్గు గ్రేడ్ వివరాలను మంత్రి ఉత్తమ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఎన్ని క్వార్టర్స్ అందుబాటులో ఉన్నాయి, ప్రాజెక్టు వినియోగంలోకి వచ్చేసరికి ఎన్ని క్వార్టర్స్ నిర్మిస్తారు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, సబ్ కాంట్రాక్టులు, ఇతర చిన్న చిన్న పనుల్లో స్థానికులకే అవకాశం కల్పించడం ద్వారా చేయూతనివ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను కోరారు. ప్రాజెక్టు చేపట్టిన నాటి వ్యయం, ఆ తర్వాత రెండు సార్లు పెంచిన అంచనాలను అధికారులు వివరించారు. ప్రస్తుతం పవర్ ప్లాంట్ లో జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధి పనులను వీడియో ప్రజెంటేషన్ రూపంలో మంత్రుల బృందానికి వివరించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సీఎం డి. సయ్యద్ అలీ రిజ్వీ, ట్రాన్స్కో డైరెక్టర్ అజయ్, పవర్ ప్లాంట్ సి. ఈ. సమ్మయ్య, నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి నాయకులకు క్షమాపణ చెప్పిన విద్యార్థినుల తల్లిదండ్రులు

రుద్రూర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల సముదాయ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన విలేకరుల పై దాడి విషయంలో ఏబివిపి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కస్తూర్బ గాంధీ పాఠశాల విద్యార్థినుల తల్లిదండ్రులు శనివారం



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏబివిపి నాయకులకు క్షమాపణ చెప్పారు. శుక్రవారం సమీకృత మండల సముదాయ కార్యాలయం ఎదుట జరిగిన సంఘటనలో ఏఐఎస్ బి, టిఎన్ వీఎస్ విద్యార్థి సంఘాల పై చర్యలు తీసుకోవాలని అనబోయి, తెలియక ఏబివిపి విద్యార్థి సంఘాల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మేము క్షమాపణ కోరుతున్నామని వారు తెలిపారు.

## విలేకరులపై దాడి చేయడం అమానుష చర్య

పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్

రుద్రూర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని మండల సమీకృత కార్యాలయం వద్దకు వెళ్లిన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధులపై కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల



తల్లిదండ్రులు కొంత మంది దాడి చేయడం అమానుష చర్య అని విద్యార్థుల నుంచి విచ్చలవిడిగా ఫేర్వెల్ పార్టీ పేరుతో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన వార్తలపై వివరణ ఇవ్వకుండా కస్తూర్బా గాంధీ ఎస్ హెచ్ ఓ విద్యార్థుల తల్లిదండ్రులకు పిలిపించి వారిని రెచ్చగొట్టి పత్రిక ప్రతినిధులపై దాడికి ఉసిగొల్పడం ప్రజాస్వామచర్య అని అన్నారు. పాఠశాలలో జరిగిన అవకతవకలు ప్రశ్నిస్తున్న విలేకరులపై దాడులు చేయడం అంటే సమాజంపై దాడి చేయడమే దీనిని పిడిఎస్ యు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాఠశాల ఎస్ హెచ్ ఓ పై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహారాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహారాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు..ఇరు రాష్ట్రాల మధ్య ఉ



న్న సమస్యలు పరిష్కరించుకొని పెండింగ్ లో ఉన్న లెండి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేసి జుక్కల్ నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించే విధంగా మహారాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు.

## విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలి

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)

ప్రతి విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ తాము అనుకున్న గొప్ప లక్ష్యంతో ముందుకు పయనించాలని జీవదాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ బాబు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని జీవదాన్ హై స్కూల్లో



పదో తరగతి విద్యార్థులకు, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ బాబు మాట్లాడుతూ ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతూ జీవితంలో మంచిగా స్థిరపడాలని అప్పుడే తల్లిదండ్రులు సంతోషిస్తారు అన్నారు. సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులు సమయపాలన క్రమశిక్షణ పాటిస్తూ గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం మన అభివృద్ధికి వినియోగించుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కేరింతలతో, చప్పట్లతో పాఠశాల అవనిమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జోబీస్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, షాదుల్లా, మాణిక్య ప్రభు, స్మిత, సతీష్, రాజు ,నాగరాజు, భైరవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి మార్పుకోరి ఆదరించారు

### ప్రజలు ఆశించిన విధంగానే ప్రజా నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తాం రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

బోధన్ డివిజన్ ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 24, ప్రజలు ఆశీర్వదించి మార్పు కోరుతూ, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని, ప్రజాభిప్రాయం మేరకు పనిచేస్తామని రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల



శ్రీధర్ బాబు అన్నారు. శనివారం బోధన్ పట్టణం శక్కర్ నగర్ నిజాం చెక్కెర కర్మాగారం లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అభిప్రాయ సేకరణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే చర్యలు చేపడుతుందని అన్నారు. ఆరు గారంటీల్లో భాగంగా ఇప్పటికే రెండు అమలవుతున్నాయి అని, మరో రెండు పథకాలను ఈ నెల 27న ప్రారంభిస్తామన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ ఆద్వర్యంలో ప్రతీ ఒక్కరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, నిపుణులతో చర్చించి ఫ్యాక్టరీ పునరుద్ధరిస్తామని అన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభిస్తే జరిగే లాభాలు, నష్టాలపై చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. కేంద్రంలో అధికారం లో వున్న బీజేపీ చెరుకు రైతులకు మద్దతు ధర అందించాలన్నారు. చెరుకు ఆధారిత ఉత్పత్తులను సైతం కొనుగోలు చేసి రైతుల సంక్షేమానికి సహకరించాలన్నారు. కేంద్రం ఎప్పుడూ నిజాం షుగర్స్ కర్మాగారం విషయంలో మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. రైతులు చెరుకు అందించేందుకు ముందుకు రావాలని, ఇందుకు అనుగుణంగా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం తగిన చర్యలు చేపడతామని శ్రీధర్ బాబు అన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో పలు ఇబ్బందులు, అడ్డంకులు వున్నాయని అయిన చెప్పిన మాటకు కట్టుబడి ఫ్యాక్టరీకి తెరిపిస్తామన్నారు. రాష్ట్రంలో సీ ఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో చిత్తశుద్ధి, లక్ష్యం, సంకల్పంతో అభివృద్ధి పనులు జరిపిస్తామని అన్నారు. చిన్నపాటి, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రత్యేక పథకం అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ .. చెరుకు పండించే రైతులు , ఫ్యాక్టరీ కి కావాల్సిన చెరుకు అందించాలన్నారు. చెరుకు పంట సాగుకు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వం స్పష్టతతో వుందని, రాబోయే రోజుల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, పంట దిగుబడి అధికంగా అయ్యే చర్యలు చేపడతామన్నారు.

ఈ సందర్భంగా కోరుట్ల మాజీ ఏమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ అనవసర పథకాలు పెట్టి, పన్నుల పెర ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. నిజాం షుగర్ పునరుద్ధరణ కమిటీ చైర్మన్, రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరుల సమక్షంలో ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో పలువురి అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో ఈరవత్రి అనీల్, తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత ఎల్లయ్య యాదవ్, ఆర్డీఓ రాజా గౌడ్, తహశీల్దార్ కే. గంగాధర్, ఫ్యాక్టరీ అధికారులు, నాయకులు పాష మోయినొద్దిన్, తలారి నవీన్, బిల్లా రామ్ మోహన్, నారాయణ, సుభాష్, బంజ శంకర్, కలీం తో పాటు పలువురు రైతులు ఉన్నారు.

## బిచ్కుంద మండల కేంద్రంలో దుమ్ము లేపుతున్నారు

బిచ్కుంద ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోనీ బస్టాండ్ సమీపాన కిలో మీటర్ వరకు రద్దీగా ఉండే రోడ్డు నేడు



అస్తవ్యస్తంగా తయారయింది.

రోడ్డు విస్తరణ లో భాగంగా రెండు వరుసల రహదారి నిమిత్తమై రోడ్డుకు ఇరువైపులా సుమారు 50 ఫీట్ల వెడల్పు స్థలాన్ని చదును చేసి రోడ్డు నిర్మాణం కొరకై ఏర్పాట్లు చకచకా పూర్తి చేసినప్పటికిని ప్రభుత్వాలు మారడంతో రోడ్డుకు టెండర్లు కాలేవు అని ఒక పార్టీ విమర్శిస్తుంటే, టెండర్లు పూర్తయినప్పటికిని రోడ్డు వేయడం కూడా చేతగాని ప్రభుత్వం అంటూ ప్రతిపక్ష పార్టీ విమర్శిస్తున్న నేపథ్యంలో రోడ్డు పనులు తటస్థంగా నిలిచిపోయాయి. దీంతో ఒక్కసారిగా మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాలకు, ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. దీనికి తోడు వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుండడంతో రోడ్డు వెంట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనాలు మరమ్మత్తులకు గురవుతున్నాయని వాహనదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా తవ్విన రహదారితో ప్రజలు నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు.

అప్పటికప్పుడు హడావుడిగా రోడ్డు ను తవ్వి పనులు పూర్తి చేయకపోవడంతో అది నేడు వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము లేపుతూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులకు, బాటసారులకు,బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిచ్కుంద రోడ్డు అధ్వానంగా ఉండటంతో వెంటనే సదరు అధికారులు రోడ్డు మరమ్మతులు చేయించి, వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుతున్నారు.

**దుమ్ము, ధూళితో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి**

బిచ్కుంద మండల కేంద్రంలో రెండు వరుసల రహదారి నిమిత్తం రోడ్డు కిరువైపులా తవ్వేయడంతో వాహనాలు వెళుతున్నప్పుడు కంకర రాళ్లు వచ్చి పక్కన ఉన్న షాపుల మీద పడుతున్నాయని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ధూళి కూడా షాపులలోకి ఇళ్లలోకి చేరుతుండడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. అంతేకాక ఈ రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందులు తప్పడం లేదు. దుమ్ము, ధూళితో ప్రజలు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పిట్లం మండలంలోని గౌరారం విజయోత్సవ సభలో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24

గ్రామాల్లో హనుమాన్ మరియు సేవాలాల్ మందిరాలను దర్శించుకున్నారు..మరియు శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి భూమి





పూజ చేశారు..ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాల నుండి పోడు భూముల సమస్య చాలా తీవ్రంగా ఉందని.. ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.. బీఆర్ఎస్ పార్టీ పని ఇక అయిపోయిందని, పదేళ్ల అవినీతి పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారని అన్నారు..హన్మంత్ షిండే పదిహేనేళ్లుగా జుక్కల్ ను పాలించి ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు..

నియోజకవర్గంలో ఒక్క మున్సిపాలిటీ కూడా లేదని, 60% గ్రామాలకు రోడ్లు లేవని, డ్రైనేజిలు వీధి దీపాలు కూడా లేని దుస్థితిలో ఉన్నామంటే దీనికి కారణం హన్మంత్ షిండే నిర్లక్ష్యమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక అసమర్థుడికి పదిహేనేళ్ళు అధికారం కట్టబడితే ఆయన చేసిన ఘనకార్యం ఇట్లుంది అని అన్నారు..ఇన్నేళ్లు జుక్కల్ కు పట్టిన దరిద్రం వదిలిందని ఇక మనందరికీ మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు..ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయాని చెప్పారు..ఈ నెలాఖరులోగా రూ.500 లకు గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలవుతాయని తెలియజేశారు.. అతి త్వరలోనే రైతులకు రుణ మాఫీ కూడా చేస్తామని చెప్పారు.. వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు..

## తల్లి,కూతురు అదృశ్యం.. కేసు నమోదు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి – 24 (ప్రజా జ్యోతి)

ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన తల్లికూతురు అదృశ్యమైన ఘటన ఎల్లారెడ్డి సోమిర్యాగడి తండా చోటు చేసుకుంది. ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం. ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడి తాండకు చెందిన బానోత్ రవిత (22) అనే మహిళ శుక్రవారం రాత్రి కడుపు నొప్పి నోస్తుందని షాపులో ట్యాబ్లెట్ తీసుకొస్తానని చెప్పి కూతురు సోనీశ్వరిని కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లిన తిరిగి రాలేదు. దీంతో కుటుంబ



సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో రవిత తల్లి మంగ్లీ శనివారం ఎల్లారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అల్లుడి అయిన బాణోత్ రమేష్ , బాణోత్ రవిపైన అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొంది.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఆర్మూర్ ఆర్ డి ఓ వినోద్ కుమార్ కు ప్రజాజ్యోతి డైరీ ని అందజేసిన ప్రజాజ్యోతి జిల్లా ఇంచార్జి , టి యూ డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షుడు యెడ్ల సంజీవయ్య

## నూతన ఎంపీడీఓను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)

నూతన ఎంపీడీఓ గా ఇటీవల భాద్యతలు చేపట్టిన పర్బన్న ను శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ దివిటి రాజధాస్ తో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు .ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజదాస్, కాంగ్రెస్ నాయకులు షాహీద్ పాషా, ఇమామ్, గులాం హుస్సేన్, విక్రమ్, మసూద్ కలీం, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

-ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు.

పిట్లం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24

పిట్లం మండల సర్వసభ్య సమావేశంలో శనివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ




నియోజకవర్గంలోని సమస్యలు మరియు ప్రజలకు అందుతున్న సేవలు,సంక్షేమ పథకాలపై చర్చించారు.కొన్ని శాఖల పనితీరు పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తంచేశారు.అధికారులు,ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థులకు స్కూల్ కు వెళ్లడానికి ఇబ్బంది కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.%బాజ% చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ కు సూచించారు.ఈ సమావేశంలో జడ్పిటీసీ,ఎంపీపీ,ఎంపీటీసీలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మందుబాబులకు అడ్డాగా పల్లె ప్రకృతి వనం

బిచ్కుంద ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం మందుబాబులకు అడ్డగా మారింది.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పల్లె ప్రకృతి వనాలు మందు బాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. పల్లెలను దేశానికి పట్టు కొమ్మలుగా తీర్చిదిద్దాలనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల, నిర్లక్ష్యంతో లక్షల రూపాయల ప్రభుత్వం సొమ్ము దుర్వినియోగం పాలవుతోంది. పల్లెలు బాగుంటేనే ప్రజలు, దేశాలు బాగుంటాయనే ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనాలకు తెలంగాణ ప్రభుత్వం నాడు శ్రీకారం చుట్టింది. కానీ కామారెడ్డి జిల్లా , బిచ్కుంద మండల కేంద్రంలోనీ పల్లె ప్రకృతి వనం గ్రామానికి కూత వేటు






దూరంలోనే ఉన్నప్పటికీని అధికారుల పర్యవేక్షణ లేకపోవడటం వల్ల మందు బాబులకు అడ్డాగా మారింది. ఎటు చూసినా మందు సీసాలు, పేపర్ ప్లేట్లు కుప్పలు కుప్పలుగా దర్శనం ఇస్తున్నాయి. ఆ పల్లె ప్రకృతి వనంలోకి వెళ్లి చూస్తే ఒక వైన్స్ పర్మిట్ రూమ్ ను తలపించే విధంగా మారిపోయింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా దాదాపు రూ.240831/- వరకు నిధులతో పల్లె ప్రకృతి వన నిర్మాణం చేపట్టారు. 2020-21లో ప్రారంభించిన పల్లె ప్రకృతి వనాల్లో పూర్తి స్థాయి లో మొక్కలు నాటారు. కానీ వాటి ఎదుగుదలకు నీళ్ళు పట్టాడం మాత్రం మరిచారు. దీంతో మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి. మందుబాబులకు అడ్డాగా మారిన పల్లె ప్రకృతి వనం పై ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నరు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ని సన్మానించిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు

జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )
నూతనంగా జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తన ఛాంబర్ లో శనివారం రోజున నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు పూలమాల



మరియు శాలువాతో సత్కరించారు. సదాశివపేటలో మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించి జహీరాబాద్ కి బదిలీపై వచ్చిన కమిషనర్ కు నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు స్వాగతిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి వ్యవస్థా పకుడు మొహ్మద్ అల్లావుద్దీన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్, రాందాస్, డాక్టర్ శీను, మహమ్మద్ జునేత్, మహమ్మద్ అలీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా

జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్)
శనివారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి మొగుడం లల్లి మండలంలోని అసద్ గంజ్ ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై వివిధ సబ్జెక్టులో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలు, వారి స్వీయ ఆసక్తులను పసిగట్టడంలో ముందుండే హెచ్ ఎం జగదీశ్వరయ్య విన్నూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ విద్యార్థులను ప్రోత్సహించి




పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావడంతో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఆయన కృషిని గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసిందే. విద్యార్థులు స్వయం పాలనలో భాగంగా జిల్లా కలెక్టర్ గా సింధు, జిల్లా విద్య అధికారిగా రెహన్, మండల విద్యాధికారిగా వెంకట్, మండల నోడల్ ఆదికరిగా సోఫియన్, కాంప్లెక్స్ ప్రధాన ఉపద్యాయూలుగా అర్షన్, ప్రధాన ఉపాధ్యాయులుగా రామకృష్ణ, ఉపాధ్యాయులుగా శరత్, షిఫా సుల్తానా, లావణ్య, నాగేశ్వరి, భవాని, మస్రత్, పాఠశాల ఉపాధ్యాయులు ఫర్హాత్ ఫాతిమా, నర్సింహారెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన

జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )
పట్టణంలోని మేరీ మాత చర్చి ఎదురుగా ఉన్న మైదానంలో ఈ నెల 25వ తేదీన ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రఖ్యాత ఆస్ట్రేలియా మిషనరీ ఆధ్వర్యంలో 'క్రీస్తు కొరకు హతసాక్షులు' అనే అంశంపై డాక్టర్ గ్రాహం స్టేయిన్స్ గాస్పెల్ వారి డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన చేయడం జరుగుతుందని క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అలాగే జైఅన్ సంగీతం సభ్యులతో క్రీస్తు స్తుతి ఆరాధన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఇట్టి డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలివచ్చి తిలకించాలని డీఏస్ జాన్ వెస్లీ ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు.

## రాజ్యాంగ సభకు నాయకులు తరలి రావాలి

మిరుదొడ్డి ప్రజాజ్యోతి :
తెలంగాణ మాలమహానాడు నాయకులకు విజ్ఞప్తి చేశారు .ఈనెల 25 ఆదివారం రోజున కాకినాడ లో జరగనున్న రాజ్యాంగ సభకు నాయకులు తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేశారు తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు సందర్భంగా అయన మాట్లాడుతూ



.దయాకర్ హాజరవుతారు అని . ప్రతిఒక్కరు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలి అన్నారు.కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య సమత సైనికుధల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అసది పురుషోత్తం మంచిర్యాలమాలమహానాడు జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లచ్చన్న. సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :
సిద్దిపేట జిల్లా కొండపాక మండల నూతన తహశీల్దారుగా జి.బాలరాజు శనివారం రోజు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ గజ్వేల్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో బాలరాజు కు ప్రభుత్వం భాద్యతలు అప్పగించింది. శనివారం ఆయనకు డిప్యూటీ తహసిల్దార్ నీలిమ, సీనియర్ అసిస్టెంట్ సురేష్ , ఆర్ ఐ బాల కృష్ణ తదితరులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల కోసం కృషి చేస్తానని, తన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, అందుకు అధికారులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శివ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ పై న్యాయవాదులతో, పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం

### సీనియర్ సివిల్ జడ్జి కె.సూరికృష్ణ

జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )
మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో మార్చ్ 9వ తేదీన స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ మరియు జూనియర్ సివిల్ జడ్జి జి.అనూష న్యాయవాదులకు, పోలీసు అధికారులకు సూచించారు. స్థానిక కోర్టు కాంప్లెక్స్ లో నిర్వహించిన సమావేశంలో న్యాయ మూర్తులు మాట్లాడుతూ... రాజీ పడదగ్గ కేసులన్నింటిని లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకునేలా బాధితులకు, కక్షిదారులకు తెలియజెప్పి రాజిమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకొని విలువైన సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకునేలా చూడాలని తెలిపారు. అలాగే మళ్ళీ అవే కేసులు పునరావృతం కాకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. అపరిష్కృతంగా ఉన్న కేసుతో ఎవరైనా సతమతమౌతుంటే గనక వారు స్థానిక పోలీసు అధికారులకు గాని, సంబంధిత అడ్వకేట్ ను గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించ వచ్చని బాధితులకు, కక్షిదారులకు సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ సాలోమాన్, బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న, సెక్రటరీ సంతోష్ కుమార్ సాగర్, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, న్యాయవాదులు,




పోలీసు అధికారులు, లీగల్ సర్వీసు సిబ్బంది పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు

## స్వయం పరిపాలన దినోత్సవం

ఝరాసంగం, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్)
మండల ఎంపీపీ ఎస్ ఎల్గోయి పాఠశాలలో ఘనంగా స్వయం



పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మరియు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మల్లన్న హాజరైనారు. కార్యక్రమంలో మండల విద్యాధికారీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు చక్కగా ప్రతిభను కన బరిచారు. విద్యార్థులు వారి వారి లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి పట్టుదలతో చదువుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యులు బుచ్చయ్య మాట్లాడుతూ... విద్యార్థులు ఈ కార్యక్రమంలో చాలా ఆనందంగా పాల్గొనడం ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ తుకారాం అపర్ణ రవికుమార్ పాండు హనుమంతు పాల్గొన్నారు. నేడు ఐదవ తరగతి విద్యార్థులు డీఈవోగా అశ్విని ఎంఈఓ గా తాప్సిక ప్రధానోపాధ్యాయులుగా సంగమేశ్వర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్గా డి.శృతి, ఉపాధ్యాయులుగా అశ్విని స్వప్న దివ్యశ్రీ, ఐశ్వర్య, వర్ష, శ్రీవల్లి, మహేక్, రెహనా, శ్రావణి, మధు, సమీరా, వరుణ్, సందేశ్, బన్నీ, ఆరిఫ్, రంజిత్ కుమార్, సామ్ సన్, రాజు, కిరణ్ కుమార్, చక్కని ప్రదర్శన కనబరిచారు విజేతలకు మొదటి బహుమతి అశ్విని రెండవ బహుమతి సంగమేశ్వర్ లకు మండల విద్యాధికారి ఇచ్చారు.

## హుజూర్ నగర్ జట్టుపై ఘన విజయం సాధించిన జహీరాబాద్ బంజారా జట్టు

జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )
ఎల్బీ స్టేడియం క్రీడా మైదానంలో జరుగుతున్న సేవాలాల్ మహరాజ్ క్రికెట్ టౌర్నమెంట్లో శనివారం నాడు హుజూర్ నగర్ సిసిపై బంజారా సిసి జహీరాబాద్ జట్టు ఘన విజయం సాధించి తదుపరి రౌండ్ లో ప్రవేశించింది. జహీరాబాద్ బంజారా జట్టును ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ స్పాన్సర్ చేశారు. మ్యాచ్ కి ముందు టౌర్ని నిర్వాహకులు మాజీ శాసన మండలి సభ్యులు రాములు నాయక్ జహీరాబాద్ బంజారా సిసి టీంటి షర్టులను ఆవిష్కరించి టీం స్పాన్సర్ శ్రీనివాస్ నాయక్ ను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సి రాములు నాయక్ మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపు ఓటములు సహజ మని, హుజూర్ నగర్ జట్టు పై జహీరాబాద్ బంజారా సిసి గెలవడంపై టీం సభ్యులను, టీం స్పాన్సర్ శ్రీనివాస్ నాయక్ ని అభినందిస్తూ ముందు ముందు జరిగే మ్యాచుల్లో కూడా ఘన విజయం సాధించి టౌర్ని ఛాంపియన్ గా నిలవాలని, జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని తండాల్లో క్రికెట్ కు మంచి ఆదరణ ఉందని అన్నారు. కార్యక్రమంలో సంగరెడ్డి జిల్లా ఏఐబిఎస్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, సుభాష్ నాయక్, సేవాలాల్ రాథోడ్ స్టేట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, బాణోత్ వాసు నాయక్ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రమేష్ రాథోడ్ పోలీస్, కిషన్ బాణోత్. (మాజీ



సర్పంచ్), రఘునాథ్ రాథోడ్ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహీరాబాద్ డివిజన్, క్రికెట్ ప్లేయర్స్ (చిన్న సందీప్ రాథోడ్), అవినాష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి కుమారుడి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి పద్మ దేవేందర్ రెడ్డి నర్సారెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23
మండల కేంద్రమైన కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర




రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి30 గత సంవత్సర కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం రోజున మృతి చెందగా ఆయన స్వగ్రామమైన కౌడిపల్లిలో శనివారం రోజున అంత్యక్రియలు నిర్వహించారు సంతోష్ రెడ్డి అంత్యక్రియల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యేపద్మ దేవేందర్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి హైకోర్టు పిబి ప్రతాప్ రెడ్డి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి పాల్గొని సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు సంతోష్ రెడ్డి చిన్న వయసులోనే మృతి చెందడంతో గ్రామ ప్రజలే కాకుండా మండల పరిధి గ్రామాల్లోని ప్రముఖులు పాల్గొని కంటతడి పెట్టారు సంతోష్ రెడ్డి అంత్యక్రియలలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ నయీమ్ బిజెపి రాష్ట్ర నాయకులు మురళీ యాదవ్ మండల ఎంపీపీ రాజు వైస్ ఎంపీపీ నవీన్ మహమ్మద్ నగర్ పిఏసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ ప్రముఖులు శ్రీనివాసరావు సారా రామా గౌడ్ హైమద్ ఆర్యవైశ్య నాయకులు శ్రీనివాస్ గుప్తా మండల పరిధి గ్రామాల ఎంపీటీసీలు మాజీసర్పంచులు నాయకులు మండల ప్రజలు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు

## నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్

### పూర్తి సహాయ సహకారాలు అందించిన హుస్నాబాద్ పోలీసులు
### 1450 కేజీల నకిలీ పత్తి విత్తనాలు
### అందాజ విలువ 35 లక్షల రూపాయలు

హుస్నాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):
నకిలీ పత్తి విత్తనాలు ఎలాంటి ప్యాకింగ్ లేకుండా 29 బ్యాగులు ఒక్కొక్క బ్యాగు 50 కేజీల ఉన్న విత్తనాలను సిద్దిపేట టాస్క్ ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు పట్టుకున్నారు. పిండి సురేష్ తండ్రి అయిలయ్య గ్రామం మండలం వేలేరు, జిల్లా హన్మకొండ, సతీష్ గ్రామం గాగిరెడ్డిపల్లి నిందితులుగా గుర్తించారు. సుమారు1450 కేజీల నకిలీ పత్తి విత్తనాలు అందాజ విలువ 35 లక్షల రూపాయలుగా తెలిపారు. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహ్మదాపూర్ గ్రామంలో ముక్కెర మల్లయ్య ఇంటిలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ మరియు సిబ్బందితో కలిసి వెళ్లి ఇంటిపై రైడ్ చేసి 50 కేజీలు ఉన్న 29 బ్యాగులను పట్టుకొని పరిశీలించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి కంపెనీ ప్యాకింగ్ లేకుండా 50 కేజీల బ్యాగులల్లో ఉన్న నకిలీ పత్తి విత్తనాలు పై నిందితులిద్దరూ కలసి నిలువ చేసి ఉంచినారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, మండలాలలోని గ్రామాల రైతులకు మరి ఇతర జిల్లాలలో రైతులకు అమ్మడానికి నిలువ చేసి ఉంచిన వాటిని స్వాధీనం చేసుకొని హుస్నాబాద్ అగ్రికల్చర్ అధికారి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు హుస్నాబాద్ ఎస్ఐ మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నకిలీ విత్తనాలపై పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నకిలీ విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు ప్రతి ఒక్కరిపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి

సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :
నూతనంగా జిల్లా కలెక్టర్ గా నియమించబడిన 2017 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన మిక్కిలినేని మను చౌదరి శనివారం ఉదయం 11:40 నిమిషాలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కుటుంబ సమేతంగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ లు స్వాగతం పలికారు.బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ నుండి 11:40 నిముషాలకు జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు



సిబ్బంది. కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ముఖ్య పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే జిల్లా కలెక్టర్ గా తన ప్రధానమైన లక్ష్యమని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వాటి త్వరగా పరిష్కరించుటకు సంబంధిత జిల్లా అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, అన్ని మౌలిక వసతులు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన మోటివేషన్ ఇప్పించి కార్పొరేట్ స్థాయికి మించి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తాను.అన్నారు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటుకు చేసి భూకబ్జాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి కృషి చేస్తే యువత విజయాలను సాధిస్తారు.అని అన్నారు

## నేటి నుండి శ్రీ శ్రీశ్రీ ఉగ్ర నరసింహ స్వామి జాతర మహోత్సవలు

చిన్నకోదూర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):
మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ ఉగ్ర నరసింహ స్వామి జాతర మహోత్సవం కార్యక్రమం నేటి నుంచి జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు.



మీసం నాగరాజు యాదవ్ తెలిపారు అయన మాట్లాడుతూ శనివారం రోజు అభిషేకం బండ్లు తిరుగుట ఆదివారం రోజు హెూమ%శీ% బోనాలు తేదీ. సోమవారం రోజుశ్రీ శ్రీ శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా చుట్టుపక్కల గ్రామంలోని భక్తులందరూ భారీ పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు.

## పందిల్ల గ్రామ అభివృద్ధికి 20 లక్షలు మంజూరు

### మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

హుస్నాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పందిల్ల గ్రామ అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ వర్కు కింద 20




లక్షల నిధులు మంజూరు చేయగా గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు శనివారం టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి భూమి పూజ చేసి పని ప్రారంభించారు. ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామానికి 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, పందిల్ల ఎంపిటిసి జయలక్ష్మి, చిగురుమామిడి మండల ప్రెసిడెంట్ కంది తిరుపతిరెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు, సింగిల్ విండో డైరెక్టర్ కావ్య, వెంకటస్వామి, తిరుపతి నాయక్, మాదాటి వెంకటరెడ్డి, కుమారస్వామి, భాస్కర్ రెడ్డి, వెల్దండి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తోడేటి రమేష్, మడప జైపాల్ రెడ్డి, మామిడి రాజు, కర్ర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు షబ్బే - బరాత్ పర్వదిన శుభాకాంక్షలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు షబ్బే - బరాత్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరిమణిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరి సోదరులంతా



రెండు రోజుల ఉపవాస దీక్షలు చేయడంతోపాటు రాత్రంతా జాగారం చేసి ప్రత్యేకంగా నమాజులు, ఖురాన్ చదువుతారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని అల్లా తో ప్రార్థిస్తున్ననని అన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్న ఈశ్వరప్ప నియామకం...

పరిగి, ఫిబ్రవరి 24: (ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు జి ఆనంద్ గౌడ్ గండేడ్ మండలం వెన్నచెడు గ్రామ వాస్తవ్యులు వెన్న ఈశ్వరప్పను వారి సేవలను గుర్తిస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినారు.



ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదములు తెలియజేసినారు. తెలంగాణ రాష్ట్రంలోని ఓ బి సి కులాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తామని పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల శ్రమిస్తామని తెలిపినారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు డిఏవి స్కూల్ విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు**

తాండూర్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామం సిసిఐ




కాలనీలో కొనసాగుతున్న డిఏవి స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ ఏసు రత్నం ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణ శివారులోని శాలివాహన డిగ్రీ కళాశాల ( హైదరాబాద్ రోడ్డు మార్గం పాత భవనం) నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో అండర్ 17 విభాగంలో కరణ్ యాదవ్ 9వ తరగతి విద్యార్థి నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచారు. అండర్ 16 విభాగంలో సరిత కుమారి అనే 9వ తరగతి విద్యార్థిని నాలుగు వందల మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించారు. అదేవిధంగా అండర్ 17 విభాగంలో గాయత్రి 9వ తరగతి విద్యార్థిని 400 వందల మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ ఏసురత్నం వెల్లడించారు. అండర్ 14 విభాగంలో ఏపీ ఓవ్వి అనే ఏడవ తరగతి విద్యార్థిని 400 వందల మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించిందని చెప్పారు. రాసి స్థాయిలో నిలిచిన విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పలువురు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిఈటిలు ఉన్నారు.

## గడువు లోపల సీఎంఆర్ రైస్ ఇవ్వకపోతే మిల్లర్లపై చర్యలు

**– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):

ప్రభుత్వ నిర్దేశించిన గడువు ఈనెల 29 లోగా సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే రైస్ మిల్లర్లపై చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్




ఛాంబర్ లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో సిఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లర్ల యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఖరీఫ్, రబీ 2022-23 సంవత్సరానికి సంబంధించి రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేసి నెలాఖరులోగా నిర్దేశిత కోటాను భారత ఆహార సంస్థకు చేరవేయాలని మిల్లర్లకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సీఎంఆర్ కేటాయింపుల్లో నెలలు గడుస్తున్న మిల్లర్లు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, మిల్లర్ల అలసత్వాన్ని ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. సిఎంఆర్ కేటాయింపులపై మిల్లర్లతో ఆయన కూలంకుశంగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల మేనేజర్ సుగుణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్త, పూరసరఫరాల డిప్యూటీ తాసిల్దారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

## "ఎమ్మెల్యే శంకర్" మొదటి నెల జీతం పెన్షనర్స్ కోసం...

రూ. 1.5 లక్షల వేతనం అందజేసిన "ఎమ్మెల్యే శంకర్"

కొత్తూరు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఔన్నత్యాన్ని చాటారు. తన మొదటి నెల వేతనాన్ని షాద్ నగర్ తాలూకా రిటైర్డ్ ఉద్యోగస్తుల పెన్షనర్స్ సంఘానికి ఇస్తానని హామీ ఇచ్చిన విధంగానే శనివారం ఉదయం సదరు సంఘం నాయకులు సరాపు జగదీశ్వర్, రామారావు, జనార్ధన్ తదితరుల చేతుల మీదుగా 1,50,000 చెక్కు అందజేశారు. సంక్షేమ సంఘానికి తన వంతు కృషిగా డబ్బులు అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన తర్వాత పెన్షనర్స్ అసోసియేషన్ తరపున తనకు సన్మానం చేసిన రోజు సంఘం కష్ట నష్టాలను వినడం జరిగిందని, వెంటనే వారికి తన వేతనంలో డబ్బు ఇస్తానని చెప్పినట్టు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఉద్యోగులు అభినందించి సన్మానించారు.



## పరిగి డిఎస్పీ ని వెంటనే సస్పెండ్ చేయాలి: ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపు.

పరిగి, ఫిబ్రవరి 24: (ప్రజా జ్యోతి)

పరిగి డీఎస్పీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. భూ వివాదలో జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులతో కలిసి బాధితుడు అయూబ్ అనే వ్యక్తిని బెదిరించి, ఖాస్తు విడిపించి అధికార పార్టీ భూ కబ్జాదారులకు భూమి కబ్జా ఇప్పించి, అవినీతి అక్రమాలకు పాల్పడిన పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని శనివారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, ఎల్. హెచ్. పి యస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కె. చంద్రయ్య, జివియస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, బీమ్ ఆర్మీ జిల్లా నాయకులు అంజి రావణ్ మాట్లాడుతూ దోమ మండలం, ఉదన్ రావ్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి తిమ్మాయిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ -50/%ఖ%/1 లో విస్తీర్ణం :1-09 ఎకరాలు 2018లో కొనుగోలు చేసి ఆరు సంవత్సరలుగా ఖాస్తులో ఉన్నారని తెలిపారు. అధికార పార్టీకి చెందిన కొందరు అనుచరులు అయూబ్ భూమిని పరిగి డీఎస్పీ కరుణసాగర్



రెడ్డి, అప్పటి దోమ ఎస్సై రవి సహకారంతో అక్రమంగా కబ్జా చేశారని అన్నారు. బాధితుడు దోమ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పుడున్న ఎస్ఐ రవి కనీసం ఫిర్యాదు కూడా తీసుకోలేదని తెలిపారు. దరఖాస్తు తీసుకోవాలంటే ఖర్చు అవుతుందని 30 వేల రూపాయలు బాధితుల దగ్గర అప్పుడున్న ఎస్ఐ రవి ఫోన్ పే ద్వారా ఆయన అనుచరులకు 30 వేలు రూపాయలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అయినా కేసు నమోదు చేయలేదని, అందుకని డీఎస్పీ కైనా ఫిర్యాదు ఇద్దామని డీఎస్పీ దగ్గరికి వెళ్తే ఆ కబ్జా చేసే వాళ్ళు అధికార పార్టీ అనుచరులు మేమేం చేయలేమని, బాధితులకు న్యాయం చేయాల్సిన డీఎస్పీ బాధితుల్ని బెదిరించారని తెలిపారు. ఎవరైన భూమిలో కబ్జాలో ఉంటే వారి కబ్జా కాపాడవలసిన బాధ్యత పోలీస్ లపై వున్న, కబ్జా చేసిన అక్రమార్కుల కాగితం కూడా చూడకుండా ఏకపక్షంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారని అన్నారు. వారిని ఎస్సై, డీఎస్పీ కనీసం పిలిచి మాట్లాడలేదని, కాని ఎవరో వచ్చి భూములను కబ్జాలు చేస్తే ఆ కబ్జా దారులతో కుమ్మక్కై బాధితులకు అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు చట్టావిరుద్ధంగా కబ్జాలు చేస్తే వారితో కుమ్మక్కై బాధితులకు అన్యాయం చేస్తున్నారని, ప్రజా సేవకులుగా ఉంటామని అధికార పార్టీ నాయకులు కబ్జా దారులకు కొమ్ముకాయడం సిగ్గుచేటు అన్నారు. పరిగి డీఎస్పీ గతంలో ఓ భూమి సివిల్ విషయంలో కూడా గిరిజన యువకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఈ రకంగా అనేక సివిల్ కేసులలో అనేక మంది బాధితులను ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే చర్యలు తీసుకోక పోతే మర్చి-4 న ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ ఎస్పి కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం అయూబ్, అమీర్, హబీబ్, రఘురామ్, రాంచెంద్రయ్య, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

### విద్యాభివృద్ధికి 10 లక్షల మంజూరు

యాలాల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి

యాలాల్ మండల పరిధిలోని ఎన్కేపల్లి,అగ్గనూర్,చెన్నారం అక్కంపల్లి,జుంటుపల్లి గ్రామాలలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం



పంచాయతీలను పట్టించుకోలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ప్రతి పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.అతి త్వరలో చేవెళ్ల గడ్డపై ప్రియాంక గాంధీతో మరో రెండు గ్యారంటీలని అమలు చేస్తామని తెలిపారు విద్యారంగానికి 10 లక్షల మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు,యాలాల్ మండల పర్యటనలో భాగంగా అక్కంపల్లి,జుంటుపల్లి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మణనికై అక్కంపల్లి ప్రాథమిక పాఠశాలకు 6 లక్షలు జుంటుపల్లి ఉన్నత పాఠశాలకు 4 లక్షల రూపాయలు మంజూరు,జుంటుపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ,,60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు,జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఎమ్మెల్యేగా గెలవాలని తన కాంగ్రెస్ అభిమాని 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు



నిర్వహించి మొక్కులు చెల్లించుకునా,జుంటుపల్లి గ్రామనికి చెందిన నల్లనిగి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం దగ్గర అన్నదానం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,పిఎసిఎస్ యాలాల చేర్మెన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సంఘం అక్బర్ బాబా, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్ గుప్తా,బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, సీనియర్ నాయకులు యాలాల పేరి రాజేందర్ రెడ్డి హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భీమయ్య,అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప,ఉపరి వెంకటయ్య,

## గ్రామాల్లో శంకర్ దాదా ఎంబిబిఎస్ లు,

- వచ్చిరాని వైద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం!
- ఆర్ఎంపీల అవతారం ఎత్తిన నకిలీలు!
- నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న అధికారులు..?
- పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఆర్ఎంపి దవఖానలు.?

ధారూర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)

గ్రామాలలో నకిలీ ఆర్ఎంపీలు రోజురోజుకు పుట్టుకొస్తున్నారు. తెలిసి తెలియని వైద్యం చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. రెండు మూడు సంవత్సరాలు డాక్టర్ల వద్ద పనిచేసిన తర్వాత ఆర్ఎంపి బోర్డులు పెట్టుకొని వైద్యం చేయడం ప్రారంభించారు. పేదల మీద పడి దోచుకుంటున్నారు.ఏ రోగానికి ఏ మందు ఇవ్వాలో కూడా తెలియని ఆర్ఎంపీలు ఉన్నారు.పేషంట్లపై ప్రయోగాలు చేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న జిల్లా అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. తూతూ మంత్రంగా పై అధికారులకు తనిఖీ చేసామని చెప్పుకోవడానికి ఏదో ఒక గ్రామానికి వెళ్లడం తనిఖీ చేశామని పై అధికారులకు వాట్సాప్ లో ఫోటోలు పంపించి వా అనిపించుకోవడానికి సరిపోయారని పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**- ఆర్ఎంపీలు చేస్తున్నది ఏంటి...?**

నకిలీ ఆర్ఎంపీలు ఎంబిబిఎస్ డాక్టర్లు చేస్తున్న ట్రీట్మెంట్లు కూడా చేస్తున్నారు. పేషెంట్లకు రక్త పరీక్షలు చేయించడం ఎక్రేలు తీయించడం రిపోర్టులు వచ్చాక ఇక్కడ నయం కాదు పెద్ద ఆసుపత్రికి పోవాలని ముందుగానే ఒప్పందం చేసుకున్న హాస్పిటల్ కు పంపించడం అక్కడ కమిషన్ల కోసం కొన్ని పరీక్షలు చేయించడం వీరికి రివాజుగా మారింది ప్రస్తుతం కొందరు ఆర్ఎంపీలు సొంతంగా వారే మందుల షాపులు ఏర్పాటు చేసుకొని వాళ్లకు తెలవకుండా గూగుల్లో సెర్చ్ చేస్తూ మందులను పేషెంట్లకు అందిస్తున్నారు.కేవలం పల్లెలకు మాత్రమే కాదు మండల కేంద్రాల్లోనూ శంకర్ దాదా ఎంబిబిఎస్ లు ఉన్నారు. కేవలం ప్రథమ చికిత్స




మాత్రమే చేయాలన్న నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఇంత జరుగుతున్న ఏ అధికారి పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది.

**- నామమాత్రంగా తనిఖీలు.?**

మండల కేంద్రంతో పాటు పల్లెల్లో శంకర్ దాదా ఎంబిబిఎస్ ల చేతిలో ఏదో ఒక విధంగా మోసపోతు బలైపోతున్నారు.అధికారులు తనిఖీలు చేసే సమయంలో ఆర్ఎంపీలకు ముందుగానే సమాచారం ఉండడంతో తనిఖీలు చేసే సమయంలో రెండు మూడు రోజులు దవఖానాలు మూసేసి తర్వాత యధావిధిగా నడిపిస్తున్నారు. సరైన అనుమతులు ఉన్నవా...? నిజమైన వ్యక్తులే వైద్యం చేస్తున్నారా...? అని స్థానిక ప్రజలకు తొలుస్తున్న ప్రశ్న...? ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు తనిఖీలు పకడ్బందీగా నిర్వహించి శంకర్ దాదా ఎంబిబిఎస్ ల భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు.


## రైతు శుభ్ కరన్ సింగ్ ది కేంద్ర ప్రభుత్వ హత్యే

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి

హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో రైతులపై జరిగిన కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నాం

చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):

రైతుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో రైతు సంఘాలు చేపట్టిన ఉద్యమంలో యువరైతు శుభకరణ్ సింగ్ పోలీసుల కాల్పుల్లో మరణించాడని ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్యగా భావిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి అన్నారు.శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ... రైతులు రైతు సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు రైతులు రైతు సంఘాలు నిరసన తెలియజేస్తున్నారు. గతంలో మోడీ ప్రభుత్వం ఒప్పుకున్న డిమాండ్లను, రైతులు పండించిన పంటకు మద్దతు ధర రైతు రుణమాఫీ ఏకకాలంలో చెయ్యాలని స్వామినాథన్ కమిషన్ సిఫారస్ రైతు సంస్కరణలు తీసుకురావాలని పండించిన పంటలకు ఎంఎస్పి కల్పించాలని రైతులకు పెన్షన్ అందించాలని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని మొదలగు రైతుల యొక్క న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో శాంతియుతంగా నిర్వహిస్తున్న రైతుల నిరసన ర్యాలిపైన భద్రత బలగాలు పోలీసులు టియర్ గ్యాస్,రబ్బరు బుల్లెట్ల వర్షం కురిపిస్తూ రైతులపై దాడి చేయగా రైతు ఉద్యమ నాయకుడు శుభ కరణ్ సింగ్ చనిపోయడు.ఇది కేంద్ర ప్రభుత్వ హత్యగానే మేము పరిగణిస్తామని రైతులు నిర్వహించే నిరసన ర్యాలీకి ముందుగానే పోలీసు డిపార్ట్మెంట్ పర్మిషన్ ఇచ్చి రైతులపై దాడు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



రైతు నాయకుడు శుభకరం సింగ్ మృతి పట్ల న్యాయబద్ధంగా విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని రైతులు చేస్తున్న నిరసన ర్యాలీకి భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు పలుకుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, మండల రైతు సంఘం నాయకులు ఒగ్గు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీటీసీ చీరాల రమేష్**

**ఈనెల 22 నుంచి 26 వరకు ఉత్సవాలు**

**నేడు స్వామి వారి రథోత్సవం**

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

కోరిన కోరికలు తీర్చే భక్తుల పాలిట కొంగుబంగారమైన వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అశేషమైన భక్తజన సందోహం నడుమ స్వామివారి కల్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా కొనసాగాయి. ఆరుట్లలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎంపీటీసీలు చీరాల రమేష్, కావలి



శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య ఇతరులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీరాల రమేష్ మాట్లాడుతూ.. అనాదిగా ఎంతో కాలం నుంచి స్వామివారి కళ్యాణం, జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఏటేటా వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు ఎందరో పాల్గొని వారి కళా ప్రదర్శనలతో భక్తులను ప్రజలను అలరిస్తారని పేర్కొన్నారు. నేడు స్వామివారి రథోత్సవం జరగనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ లు జనార్ధన్ రెడ్డి, పద్మ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదగోని జంగయ్య గౌడ్**

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశం**

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):

నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ మంచాల మండలం ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాష ఆధ్వర్యంలో ఆ నాయకులు సమావేశం నిర్వహించారు. జంగయ్య గౌడ్ ఇతర నాయకులు మాట్లాడుతూ.. గత టిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అనేక



మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలోకి వలసలు వెళ్లినా మల్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీని వీడలేదని కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా మంచి రోజులు వస్తాయన్న ధీమాతో పట్టువదలని విక్రమార్కుడిలా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచారని సమస్యల్లో సైతం ముందుండి పోరాటం చేసిన గొప్ప నాయకుడు మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూనే నేరుగా అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేకు రాష్ట్ర మంత్రిగా చోటు కల్పించడంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంగా మరింత అభివృద్ధి సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించి ఎమ్మెల్యే కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బుగ్గరాములు ఇతరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి గూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

రాజాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి ):

రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు దేవాలయంలో నిర్వహించిన కళ్యాణంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనంపల్లి శశికళ రెడ్డి , మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి పాల్గొన్నారు..



## అభివృద్ధి పనులకు భూమి పూజ

-గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తాం:జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి:
మండలంలోని పాత ధామ్ రాజ్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి నాలుగు లక్షలతో సిసి రోడ్డులు, మూడు లక్షల డ్రైనేజ్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు భూమి పూజ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి



పరంలో నడిపిస్తామన్నారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి ఎల్లాల జలపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మరిపెల్లి సత్తెమ్మ-మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజారెడ్డి, జిల్లా నాయకులు కొత్తూరి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బోయిని హన్మాండ్లు, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, కొత్తూరి రాజారెడ్డి ,సామ రాజారెడ్డి చిన్నారెడ్డి గడ్డం నరేష్ ,గడ్డం రాజేందర్,ఆరేళ్ల ఎల్లా గౌడ్ ఆడెపు వెంకటేష్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఆడెపు గంగాధర్, ప్రసాద్ ఇటిక్యాల వినోద్ పల్లపు రాజేష్ కొత్తూరి రాజేందర్,చిన్న పెద్ది రాజం, ఇస్మాయిల్, రవి, సహదేవ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి వారి కళ్యాణం

**ఘనంగా స్వామి వారి పల్లకి సేవ**
**భక్తులకు అన్నదానకార్యక్రమం**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి) :
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కేశాపూర్,కోజనకొత్తూర్ గ్రామలలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర తో పాటు స్వామివారి కళ్యాణం



నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం మల్లికార్జున స్వామి పల్లకి ఊరేగింపు గా వెళ్లి వీరన్న గుట్ట వద్ద తలంబ్రాలు కలుపుకొని మళ్ళీ పల్లకిలో మల్లికార్జున దేవస్థానానికి వచ్చి మల్లికార్జున స్వామి, మాండాలమ్మ, కేతమ్మతో కళ్యాణం జరుపుతున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రజలందరూ బోనాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి కోడే మొక్కులు, బెల్లంతో తులాభారం సమర్పించి రాత్రి 10 గంటలకు రథయాత్ర జరగనుందన్నారు. ఆదివారం ఉదయం అన్నదానం, రాత్రికి రథయాత్ర జరుగుతుందన్నారు. సోమవారం రాత్రికి మల్లన్న ఒగ్గు కథ జరిగి అగ్నిగుండాలు జరుగుతాయని నిర్వాహకులు వివరించారు.
ఈ కార్యక్రమంలో అర్చకులు రోట్టె కిషన్ శర్మ,మాజీ సర్పంచ్ లు దాసరి పోశెట్టి,అవుల మహేష్, మాజీ ఉప సర్పంచ్ లు మనోహర్,నల్ల రామ్ రాజ్,నల్ల రమేష్, నాయకులు బోనగిరి భూమేష్ ,నల్ల వెంకట్ గౌడ, రమేష్ ,దాసరి ఆనంత్, ఒగ్గు కళాకారులు వంజరి నాని, కరిపే రవి, రత్నాల పోశెట్టి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంతు గురు రవిదాస్ మార్గంలో నడవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**
**ఘనంగా సంతు గురు రవిదాస్ జయంతి**

సిరిసిల్ల, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):
సిరిసిల్ల మోచే సంక్షేమ సంఘ వారి ఆధ్వర్యంలో శ్రీ సంతు గురు రవిదాస్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ శ్రీ



సంత్ గురు రాందాస్ బోధనలు ఎంతో గొప్పవని, సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సామాజిక విభజనను తొలగించడం కోసం, వ్యక్తిగత ఆధ్యాత్మిక స్వేచ్ఛ సాధనలో ఐక్యతను ప్రోత్సహిస్తూ ఎన్నో పద్యాలు, గేయాలు, బోధనల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించారన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే అలాంటి గొప్ప వ్యక్తి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సిరిసిల్ల మోచే సంక్షేమ సంఘంకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిత్యం వారి అనేక కార్యకలాపాలలో భాగంగా ఇంటి నుండి బయలుదేరే క్రమంలో ఉపయోగించే పాదరక్షకాలను తయారుచేసి అన్ని వర్గాల ప్రజల కు పాదరక్షలను అందిస్తు, ప్రజా ఆరోగ్య రక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న మోచే కులస్తుల సేవల ఎంతో గొప్పవని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వారి సేవలను పొందుతున్నామని వారిని గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శ్రీ సంతు గురు రవిదాస్ మహారాజు బోధనలకు అనుగుణంగా వారు చూపించిన మార్గంలో సమాజ శ్రేయస్సు కోరి వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజంలో మిగతా సంఘాల వారికి ఆదర్శంగా నిలిచేలా సిరిసిల్ల మోచే సంక్షేమ సంఘం వారు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శప్రాయులుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోచే సంక్షేమ సంఘం సిరిసిల్ల అధ్యక్షులు ఓటారికారి దేవరాజు, ఉపాధ్యక్షులు కావల్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, మోచే కుల పెద్దలు, శ్రీ సంతు గురు రవిదాస్ మహారాజ్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# రమణీయం.. శ్రీవారి కళ్యాణం

- జనసంద్రంగా మారిన ఆలయం. - వేడుకల్లో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
- స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్, చలిమెడ లక్ష్మి నరసింహారావు.

కథలాపూర్, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):
అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు.. తాండ్రియాల శ్రీవారి కళ్యాణోత్సవం నేత్రపర్వంగా సాగింది. ప్రతి యేటా మాఘ పూర్ణిమ రోజున రమణీయ మహోత్సవాన్ని భక్తి పారవశ్యం నడుమ జరిపిస్తారు. ముందుగా శ్రీదేవి, భూదేవిని పట్టువస్త్రాలను సమర్పించి, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపి హారతులు ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో ఉత్సవమూర్తులను ముస్తాబుచేసి మేళ తాళాలమధ్య కల్యాణ కట్టపై కొలువుంచారు. అనంతరం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం తదితర కార్యక్రమాలను నిర్వహించి కల్యాణతంతును ప్రారంభించారు. యజ్ఞోపవీతం, రక్షాబంధనం, శుభముహుర్తాన స్వామి, అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం పెట్టి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తదుపరి మాంగళ్యధారణ, తలంబ్రాలను వేద పండితుడు అర్చకులు సీతారాం వేద మంత్రోచ్చరణ మధ్య శ్రీవారి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం



నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆలయ కమిటీ, గ్రామస్థులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్పల్లి వినోద్ కుమార్, వేములవాడ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి చలిమేడ లక్ష్మి నరసింహారావు స్వామి వారిని దర్శించుకున్నారు. దీంతో పాటు పోతారం లక్ష్మి నరసింహాస్వామి, కళికోట వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్, మాజీ సర్పంచి గంగ ప్రసాద్, వైస్ ఎంపిపీ కిరణ్ రావు, కాంగ్రెస్ నాయకులు తొట్ల అంజయ్య, భైర మల్లేష్, దేవయ్య, కృష్ణ చారీ, గంగాధర్, శ్రీహరి, శ్యామ్, సంతోష్ తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి యం. నాగైలేశ్వర్**
**మార్చి 10న ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశానికి పోటీ పరీక్ష నిర్వహణ**
**ఎస్సీ ఉద్యోగార్థులకు ఐదు నెలల పాటు ప్రత్యేక శిక్షణ**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి - 24:
ఎస్సీ స్టడీ సర్కిల్ నందు గ్రూప్ 1, ఇతర పోటీ పరీక్షల శిక్షణ కోసం ఆసక్తిగల ఎస్సీ అభ్యర్థులు మార్చి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి యం.నాగైలేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగుల కోసం 5 నెలల పాటు ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నామని , ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు %ట్టజూ:ff/ంర్‌బఎఎఅతీ-ఎశ్రీవ.ఙశీ.అఅ% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో మార్చి 6 లోపు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. గ్రూప్స్ ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ శిక్షణ కోసం అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలలోపు ఉండాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ లోని స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుందని, ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయని, మొత్తంగా 33 శాతం సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు దివ్యాంగులకు రిజర్వ్ చేయబడ్డాయని, భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుందని అన్నారు. ఈ స్టడీ సర్కిల్లో



ప్రవేశానికై అభ్యర్థులను పోటీ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అట్టి పరీక్షలో పాల్గొనేందుకు మార్చి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని, పోటీ పరీక్ష మార్చి 10, 2024 నాడు ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్ర%శీ%లోని స్టడీసర్కిల్ లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టడీసర్కిల్ పరిధిలో పరీక్షలో ఉత్తీర్ణత పొంది మెరిట్ సాధించిన 100 మందిని (రిజర్వేషన్లను వర్తింపజేస్తు) శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరుగుతుందని , మార్చి 18 నుంచి మొదలై ఆగస్టు 17 వరకు 5 నెలల పాటు శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.
అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికెట్, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ వెబ్సైట్ **http://tsstudycircle.co.in** నందు మార్చి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్**
**టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

కరీంనగర్, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 3 సంవత్సరాలకు సంబంధించిన ఇంజనీరింగ్ డిగ్రీ బిఎడ్ ప్రొఫెషనల్ కళాశాలకు సంబంధించిన 5500 కోట్ల పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో 2000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



విచ్చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసినందుకుగాను తగిన మూల్యాన్ని చెల్లించుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5500 కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలు ఉండడం జరిగిందని,ఈ బకాయిల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే బడుగు బలహీన పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో ఉన్న అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక అద్దెలు కూడా కట్టలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతే రాజిరెడ్డి,అంజల్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ పటేల్,రాష్ట్ర కార్యనిర్వాన కార్యదర్శి పటోళ్ల మహిపాల్ రెడ్డి, నిజామాబాద్ టిఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ యూసఫ్ బిన్ అబుద్,రాష్ట్ర నాయకులు అవ్వత్ నాయకులు రాజు సందీప్ నవీన్ వసంత్ ప్రదీప్ సంతోష్ నితిన్ లు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలి

- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలి
- ఎన్నికల్లో బాధ్యతతో ఓటు వేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :
సామాజిక బాధ్యతతో అర్హులైన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ కళాశాల, విద్య సంస్థలలో చదువుతున్న 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయించాలని, మంచి వ్యక్తికి ఓటు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు.





గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంబాసిడర్లు కృషి వలన 0.86 శాతం నుండి 3.85 శాతం వరకు యువత పేర్లు నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం 2.85 శాతం ఉందని, 4 శాతం వరకు నమోదుకు తీసుకురావాలని అన్నారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా మంచి వ్యక్తికి ఓటు వేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చరిత్ర, ప్రజాస్వామ్యంలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్యం పరిపుష్టి చేయాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. అర్హులైన వారి పేర్లను నమోదు చేయాలని అన్నారు. ఇంఛార్జి జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నడిచే విధంగా ఎటికల్ ఓటింగ్ జరిగే విధంగా పాటు పడాలని అన్నారు. అంతకుముందు స్వీప్ నోడల్ అధికారి కే.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని 28 డిగ్రీ, 75 జూనియర్ కళాశాలలు, 6 ప్రొఫెషనల్ కళాశాలల్లో అంబాసిడర్లను నియమించడం జరిగిందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటర్లు, కళాశాలల అంబాసిడర్లు , తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న యాంటీ డ్రగ్స్ అవగాహనకై 5కె రన్

సిరిసిల్ల, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రంలో యాంటీ డ్రగ్స్ అవగాహనకై 5కె రన్ నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల డిఎస్పీ భీంశర్మ తెలిపారు. శనివారం రోజున సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయంలో యాంటీ డ్రగ్స్ అవగాహన 5కే రన్ పోస్టర్ ను పోలీస్ అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. 5కే రన్ లో పాల్గొనే వారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లాలో 5కే రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు, యువతి, యువకులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు పాల్గొని 5కె రన్ ను విజయవంతం చేయాలని డిఎస్పీ కోరారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ యువత మంచి భవిష్యతుకై గంజాయి, మతుపదార్థాల నిర్మలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో మాధకద్రవ్యాలు, గంజాయ నిర్మలనకు పోలీస్ వారు




తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై గంజాయ రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్ సిఐలు రఘుపతి, సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన కై చట్టాలపై అవగాహన సదస్సు

కరీంనగర్, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ క్రీడ పాఠశాల కరీంనగర్ ను సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు



నిర్వహించారు భారత రాజ్యాంగం బాల, బాలికలకు కల్పిస్తున్న హక్కుల గురించి, వివిధ చట్టాలకు సంబంధించిన బాధితుల నష్ట పరిహారం, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, బాలికల పై లైంగిక వేధింపుల ను ఎదుర్కోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు గల హక్కులను ఉపయోగించుకోవాలని, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని బహుమతి పొందిన విద్యార్థులతో ముచ్చటించి ప్రపంచ స్థాయికి ఎదగాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీల ప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజుల కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి): చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ గోవిందరాజుల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

## ఓటర్ జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికలకు ముసాయిదా ఓటర్ జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. జిల్లాలో



మొత్తం 36926 ఓటు హక్కు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. అందులో పురుషులు 20900, స్త్రీలు 16026 గా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో 29 ప్రదేశాలలో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఓటర్లు ముసాయిదా ఓటర్ జాబితాను పరిశీలన చేసుకొని అభ్యంతరాలు తెలియజేయటానికి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతరాలు పరిష్కారం తదుపరి తుది ఓటర్ జాబితాను ఏప్రిల్ 4వ తేదీన న ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

## పిట్టల కృష్ణ ఆశయాలను సాధిస్తాం

సిపిఎం నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు

మణుగూరు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు, అశోక్ నగర్ సిపిఎం మాజీ శాఖ కార్యదర్శి కామ్రేడ్ పిట్టల కృష్ణ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు శనివారం అశోక్ నగర్



బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ సెంటర్ లో కామ్రేడ్ కృష్ణ ప్రధాన వర్ధంతి జరిగింది కామ్రేడ్ కృష్ణ ఫోటో కి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పతల నరసింహారావు ఎస్.కె ఖాసిం లు పూలమాల వేశారు విప్లవ జోహార్లు అర్పించారు అనంతరం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు అనంతరాయన మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణ లేని లోటును పూర్చలేమన్నారు పెయింటింగ్ లో ముగ్గులు వేయడంలో తమ కళారూపాల ద్వారా అందరిని ఆకర్షించే వారిని అన్నారు కామ్రేడ్ కృష్ణ కుటుంబం పార్టీ నిబంధన వాళ్ళకి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు కార్యదర్శులకు సభ్యులు దామల్ల లెనిన్ బాబు, బొల్లం రాజు, మొలకల ఉత్తం, పిట్టల నాగమణి, ప్రజానాట్యమండలి కళాకారుడు సూర్యనారాయణ, సీనియర్ నాయకులు సంకినేని వెంకటరావు, మాజీ ఉపసర్పంచ్ బోడ నాగలక్ష్మి, కోండ్రు గౌరీ, హేమంతరావు కుటుంబ సభ్యులు పిట్టల సాంబశివరావు, భవాని, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మణుగూరు రూరల్, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి

సింగరేణి సేవ సమితి, సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని రేగులగండి గిరిజన గ్రామం నందు శనివారం




సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ ఎస్ రవి కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కలిపి మొత్తం 41 మంది వైద్య సేవలు అందుకోవడం విశేషం. ఈ వైద్య శిభీరంలో సాధారణ సీజనల్ వ్యాధులతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి ఆయా వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు అందచేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎంతగానో ప్రబలుతున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలి. ఏదైనా ఆహారం తీసుకున్న ప్రతి సారి తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలి. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు దోమల వల్ల సోకుతాయి కాబట్టి పరిశుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి సిబ్బంది కృష్ణవేణి, కే శ్రీకాంత్, సేవ సమితి కో ఆర్డినేటర్ శ్రీ వెంకట మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు సొసైటీ సభ్యత్వాల తొలగింపుపై తహశీల్దార్ కు వినతి.

కారేపల్లి, ఫిబ్రవరి24, ప్రజజ్యోతీ బీ

ఏళ్ల తరబడి చెరువు సొసైటీలో సభ్యులుగా కొనసాగుతున్న తమను అక్రమంగా తొలగించారని పేర్కొంటూ, సొసైటీ చెరువులో ఉన్న సభ్యత్వాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సింగరేణి మండల తహశీల్దార్ ఎస్. సంపత్ కుమార్ కు గేటు కారేపల్లి, రామకృష్ణాపురం, మత్స్యకారులు వినతి



పత్రం అందజేశారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి పెద్ద చెరువు, ఇతర కుంటలలో మత్స్యకారులు ఏళ్ల తరబడి సొసైటీలో ఏర్పాటు చేసుకొని చెరువులను జీవనాధారంగా బ్రతుకుతున్నామని, ఈ క్రమంలో సుమారు నాలుగేళ్ళగా తమను సభ్యులుగా అంగీకరించడం లేదని సొసైటీకి చెందిన మత్స్యకారులు పలు దఫాల్లో అధికారులకు వినతిపత్రం అందజేశామన్నరు. దీ ని పైన స్పందించిన ఏ డి ఏ ఆంజనేయస్వామి ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని గతంలో హామీ ఇచ్చారని, ఈ హామీ మేరకు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, కారేపల్లి మత్స్యకారులు తురక నారాయణ, తురక కోటేశ్వరరావు, రవి, పేర్ని వెంకటేశ్వర్లు, పిట్టల సత్యనారాయణ, రెడ్డబోయిన కొండయ్య, రెడ్డెబోయిన చిన్న వెంకన్న, రెడ్డెబోయిన పెద్ద వెంకన్న, రెడ్డెబోయిన సత్యనారాయణ, అడప వీరయ్య, ఎల్లబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ పాస్ బుక్ లు అందజేయాలి

మణుగూరు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి

ఏరియా లోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి రెండు సంవత్సరాల సింగరేణి కాంటాక్ట్ కార్మికుల భవిష్య నిధి (సీఎం పి ఎఫ్ పట్టు పైసలు) వివరాల పాస్ బుక్కులు అందజేయాలని కోరుతూ శనివారం సాయంత్రం ఐఎఫ్టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఏరియా ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు, సింగరేణి వైద్య సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు, ఎస్ఎంఎస్ ప్లాంట్, ఉద్యానవన (పార్క్) కోల్ శాంపిలింగ్, గెస్ట్ హౌస్ క్యాంటీన్ కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పిఎఫ్ (%జఫీూఖీ%)పాస్ బుక్కులలో జమకు సంబంధించి 2021-2022, 2022-2023 రెండు సంవత్సరాల వార్షిక వివరాలు ఇంకా ఏరియా కాంటాక్ట్ కార్మికులకు పాస్ బుక్కుల అందజేయలేదన్నారు. ఈ సంవత్సరం మార్చి 31 తేదీ నాటికి మూడు సంవత్సరాలు కూడా పూర్తి కాబోతున్నాయని దయచేసి సత్వరమే ఏరియా కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పిఎఫ్ పాసుబుక్కుల అందజేతకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఈ క్రింది సమస్యలు కూడా పరిష్కరించాలని మనవి చేస్తున్నామన్నారు, సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఆన్ లైన్ సేవలు అందుబాటులో ఉంచాలని, చనిపోయిన లేదా అనారోగ్య కారణాలతో పని మానివేసిన కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ రిటర్న్ (వాపస్)



వెంటనే ఇవ్వాలి ,సిల్ట్, సులబ్ కర్మచారి,మరియు నర్సరీ, కాంట్రాక్ట్ కార్మికులకు ఇతరులకు కూడా పిఎఫ్ స్కీం అమలు చేయాలి , పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి, ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులుతాటివెంకటేశ్వర్లు, తుపాకుల రాము, పులిగిల్ల వెంకటేశ్వర్లు, ఆలనపల్లి శంకర్, కే గురుమూర్తి, ఎం సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే...పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు

-వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి పరిశీలించిన ఎమ్మెల్యే.

పిల్లలలో అద్భుత ప్రతిభాపాటవాలు ఉంటాయి.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే బొర్రా మన్విత్ మాదిరిగా అద్భుతమైన ఫలితాలను సాధించి రికార్డులు సృష్టిస్తారని




సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం లోని విశ్వశాంతి విద్యాలయంలో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వర్కింగ్ మోడల్స్,ప్రాజెక్టు లను అన్నీ స్టాల్స్ తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల వేమన శతకంలో పద్య ధారణ అవధానం చేసిన బొర్రా మన్విత్ ను అవధానం లోని పలు అంశాలను అడిగి ప్రత్యక్షంగా పరిశీలించారు.మన్విత్ అసాధారణ ప్రతిభను తిలకించి ఆశ్చర్య పోయారు.ఇలాంటి బాల మేధావులు అరుదుగా ఉంటారు.ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు,విశ్వశాంతి పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.అనంతరం ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డును మన్విత్ కు అందచేసారు. సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన ,ఆసక్తి కలిగించేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్నో అవకాశాలు మీ ముందు ఉన్నాయి.వాటిని



వినియోగించుకుంటు చదువుకోవాలని సూచించారు.ఫస్ట్ ర్యాంకు ఒకరికే వస్తుంది. అంతమాత్రాన మిగిలిన వారు నిరుత్సాహ పడాల్సిన పనిలేదు.ర్యాంకుల కన్నా మన లక్ష్య సాధనే ముఖ్యమని పిల్లలను ఉద్దేశించి అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... విద్యార్థులలో సృజనాత్మకతను, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు , సమాజంలో సమస్యలకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. పాఠశాల చిన్నారుల కూచిపూడి నాట్య ప్రదర్శన అలరించింది.వివిధ అంశాలలో మెడల్స్ సాధించిన వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.మధుసూదన రాజు, యజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.) కు చట్టబద్ధత కల్పించాలి

- రైతులపై కాల్పులకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి

%ఢల్లీలో కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి.) చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ రైతులు ఆందోళన చేస్తుంటే వారిపై కాల్పులు



జరపటం సిగ్గుచేటని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపైన మోడీ సర్కార్ దమనకాండకు వ్యతిరేకంగా ఈరోజు శనివారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ సెంటర్‌లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఢల్లీలో రైతులు కనీస మద్దతు ధర, పంట మార్పిడి వ్యర్థాల దహనం అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్చలు జరిపి చట్టం తేవాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే కవ్వింపు చర్యలకు పాల్పడి రైతులపైన కాల్పులు జరిపి ఒక యువ రైతును పొట్టన పెట్టుకున్నదని, ఇదేనా రామ రాజ్యం అని విమర్శించారు. రైతులపై బుల్లెట్లు, టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగించడం సిగ్గుచేటని విమర్శించారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర వివక్షతను ఎదుర్కొంటుందని, కేంద్రం చూపు మాత్రం కార్పొరేట్ సంస్థలవైపు ఉన్నదని అన్నారు. దేశంలో కోట్లాది మంది భారతీయులకు ఆహార భద్రత, జీవనోపాధిని కల్పిస్తున్న వ్యవసాయ రంగం చాలాకాలంగా నష్టపోతున్నదని, అలాంటి వ్యవసాయ రంగానికి చేయూత నందించాల్సిన మోడీ సర్కార్ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించటం రైతులకు శాపంగా మారిందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో వ్యవసాయ సంక్షోభం తప్పదని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ, టి.విష్ణువర్ధన్, పి.రమ్య, ఆర్.ప్రకాష్, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జిల్లా నాయకులు నర్రా రమేష్, పగడాల నాగేశ్వరరావు, చింతల రమేష్, సదానందం, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ప్రవీణ్, గాలి అంజయ్య, బీబీ, ఉపేందర్ నాయక్, కృష్ణ, సిహెచ్.వీరభద్రం, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టు లక్ష్యం:తమ్మినేని

దేశాన్ని ఫాసిస్ట్ హిందుత్వ దేశంగా మార్చేందుకు సంఘ్ పరివార్ బీజేపీ ప్రయత్నం..

ముదిగొండ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)

దేశంలో లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణనిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల



పరిధిలోని కమలాపురం పంచాయితీ పరిధిలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సీపీఎం సీనియర్ నాయకుడు బొజ్జా గాంధీ సంతాప సభ నూతనంగా ఏర్పాటు చేసిన బొజ్జా గాంధీ స్మారక స్థూపాన్ని తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖా కార్యదర్శి కుక్కల కుటుంబరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఫాసిస్టు మనువాద బీజేపీ దేశంలో మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ది పొందుతుంది అన్నారు.హిందుత్వ భావజాలాన్ని ప్రజలో పెంచి దేశాన్ని కషాయకరణ చేసేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. దేశాన్ని విచిన్నకర శక్తులు ఐనా మోదీ అమిత్ షా ద్వయం నుండి రక్షించలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ కూటమి ఓడించాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం ప్రతిపాదిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం కనుమరుగు అవుతున్నాయి అన్నారు రాష్ట్రంలోనికాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు పిల్లిమొగ్గలు పడుతుందని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతీనేని సుదర్శన్ రావు . మాట్లాడుతూ బొజ్జా గాంధీ పార్టీలో చురుకైన కార్యకర్త అని ఆయన యుక్త వాయుసులో పేద ప్రజల బతుకులో వెలుగు నింపేందుకు కమలాపురం చుట్టూ ప్రజల గ్రామంలో దోపిడీ దొరతనలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ,బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ,జిల్లా నాయకులు బండి పద్మ ,మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్ ,సీపీఎం మండల నాయకులు టీ యస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య ,మరీకంటి వెంకన్న, ఇటుకు నాగేశ్వరావు, మందరాపూ వెంకన్న యంద్రపల్లి రవి కుమా,ర్ కొలేటి ఉపేందర్, కందిమల్ల తిరుపతి, పయ్యావుల ప్రభావతి, గ్రామ నాయకులు కుక్కల రామచంద్రం, బొజ్జా వెంకన్న, గురీజాల వెంకన్న, బొజ్జా గాంధీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్

రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ కే.వి కృష్ణారావు.

ఖమ్మం సిటీ,ఫిబ్రవరి24.ప్రజా జ్యోతి

బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్ అని డాక్టర్ కే వి.కృష్ణారావు తెలిపారు శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తి కవి గురు రవిదాస్



జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి డాక్టర్ సి.రాజ సార్ ,,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం చైర్మన్ ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజకలి,తెలంగాణ రాష్ట్రీయ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు అమనగంటి సిద్దేశ్వర్‌లి,సతీష్, అశోక్, దనుంజయ్ ,విజయ్ కుమార్, ప్రభాకర్ లు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ బహుజన సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకుని మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి లో చెప్పలు కుట్టే నిరుపేద కుటుంబంలో జన్మించారు.ఆధ్యాత్మిక గురువుగా, బహుజనులను తన కవిత్వంతో ఏకం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా,తన కళం నుంచి ఎన్నో కవిత్వాలు జాలువారిన కవిగా అందరికీ సుపరిచితమేనని,భక్తి ఉద్యమానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక కవి-సన్యాసి రవిదాస్ అని కొనియాడారు.

## యోగా పోటీలలో పతకాలు సాధించిన యస్.బి.ఐ.టి. విద్యార్థినులు

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి

యోగ ప్రచార సమితి తెలంగాణ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి యోగ పతకాలు సాధించారు. ఈ పోటీలలో ఇంజనీరింగ్ విద్యార్థినులు న్యాయనిర్ణేత మరియు యోగ గురువు శ్రీ కోదండరామ్ మరియు యోగ గురువు శ్రీ బోసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పలు



ఆసనాలు ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యోగా ద్వారా శరీరాన్ని స్ట్రెచుల్గా ఉంచుకోవచ్చుని, మనస్సును రిలాక్స్ చేయడంతో పాటు కంటి నిండా నిద్రపోవటానికి యోగా సాయం చేస్తుంది అన్నారు. ప్రతి రోజు యోగ చేయడం ద్వారా ఎముకల ఆర్యోగ్యాన్ని పెంచుకోవడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చున్నారు. యోగాలో ప్రతిభ కనపర్చిన విద్యార్థునులకు పతకాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ ఝాన్సీలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డా ॥ జి. రాజ్కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా ॥ జి. ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డా।।ఎం కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా ॥ జె. రవీంద్రబాబు, డా ॥ యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం..


ప్రభుత్వానికి ఆర్థిక సాయంగా రూ. 20వేల పింఛన్ ను ప్రకటించిన రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్

జాఫర్ ను అభినందించి సత్కరించిన ఖమ్మం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

ఖమ్మం కార్పోరేషన్, ఫిబ్రవరి 24 : ప్రజా జ్యోతి

'మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం' అనే నాటి పాటకు సారూప్యమే 78 సంవత్సరాల రిటైర్డ్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్ ప్రభుత్వ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని సంక్షేమ పథకాల అమలులో 'నేను సైతం' అనే దృక్పథంతో తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్




రూ.20వేలను ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు విలేకరుల సమావేశంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ రిటైర్డ్ కానిస్టేబుల్ (పిసి 1336) గులాం జాఫర్ పాల్గొని మాట్లాడుతూ.. తాను 1981లో కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందానన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించి ప్రజా సంక్షేమ పథకాల అమలుకోసం తన వంతుగా పాటుపడుతున్నానని అన్నారు. అలాగే జిల్లాలో ఆర్థికంగా ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అధిక మొత్తంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ సాయం చేసుటలో ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సలీం పాల్గొన్నారు. రిటైర్డ్ కానిస్టేబుల్ జాఫర్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు : 78 ఏండ్ల వయసులో కూడా తనుకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ మొత్తాన్ని మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి సాయంగా అందిస్తున్న గులాం జాఫర్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులందరూ శాలువతో సత్కరించి అభినందించారు.

## టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..**

చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04/2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 2024 ఎంపిక ప్రక్రియలో మూడు రౌండ్‌లు ఉంటుంది. ఇందులో ప్రీ, మెయిన్స్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ రౌండ్స్ ఉంటాయి. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక పేపర్ ఉంటుంది, దీనిలో 150 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తొలగిస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2.5 గంటలు, ప్రధాన పరీక్ష పేపర్ 3 గంటల పాటు ఉంటుంది.

## ఢిల్లీ, గుజరాత్‌లలో ఆప్ కాంగ్రెస్ ఒప్పందం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24: ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్)ల మధ్య సీట్ల పంపిణీ ఖాయమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం కూడా పూర్తయిందని ఆ పార్టీ నేతలు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. పొత్తులో భాగంగా ఢిల్లీలోని 7 సీట్లలో నాలుగింటిలో ఆప్, మూడింటిలో కాంగ్రెస్ పోటీ చేయనుంది. న్యూఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, తూర్పు ఢిల్లీల్లో ఆప్ పోటీ చేయనుండగా చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. 2014,2019 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా బీజేపీ ఢిల్లీలోని మొత్తం ఏడు సీట్లను కైవసం చేసుకోవడం విశేషం. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కొన్ని సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పింది. ఇందులో భాగంగా హర్యానాలో ఒకటి, గుజరాత్‌లో రెండు సీట్ల నుంచి కూడా పొత్తులో భాగంగా ఆప్‌కు కాంగ్రెస్ ఆఫర్ చేసింది. ఈ వారంలోనే ఇండియా కూటమిలోని మరో ప్రధాన పార్టీ సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో కాంగ్రెస్ సీట్ల పంపకం ఖరారైన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా యూపీలో ఎస్పీ 63, కాంగ్రెస్ 17 చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే కూటమిలోని మరో పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ మాత్రం పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 42 సీట్లలో తామే పోటీ చేస్తామని చెబుతుండడం ఇండియా కూటమి నేతలను కలవరానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షాల ఇండియా కూటమిలో భాగంగా పలు రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే.. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీతో సీట్ల సర్దుబాలు కొలిక్కి వచ్చిన విషయం తెలిసిందే. అదే విధంగా గురుజరాత్‌లో సైతం కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో సీట్ల పంపకాన్ని ఫైనల్ చేసింది. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ పొత్తులో భాగంగా పోటీ చేయనున్నాయ. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు రెండు సీట్లను ఆఫర్ చేసింది. ఈ మేరకు ఇరు పార్టీలు అధికారికంగా ప్రకటించాయి. అయితే కాంగ్రెస్, ఆప్ పొత్తుపై పలువురు నేతలు స్పందిస్తున్నారు. తాజాగా అహ్మద్ పటేల్ కూతురు ముంతాజ్ పటేల్ ఎక్స్ ' ట్విటర్' వేదికగా స్పందించారు. 'భారుచా జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ కేడర్‌కు క్షమాపణలు తెలుపుతున్నా. కాంగ్రెస్, ఆప్ పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానం పొందలేకపోయాం. మీ నిరాశను నేను పంచుకుంటాను. మనమంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. 45 ఏళ్ల అహ్మద్ పటేల్ వారసత్వాన్ని వృథా కానివ్వం' అని ఆమె తెలిపారు. గుజరాత్‌లో పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు కేటాయించింది. ఈ క్రమంలో ముంతాజ్ ఖాన్ ఆ స్థానంపై ఆశపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంనే ఆమె తన జిల్లా కేడర్‌కు క్షమాపణలు చెప్పినట్లు చర్చ జరుగుతోంది.

# మేడారం మూలవాసుల సాంస్కృతిక చిహ్నం

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24

ములుగు జిల్లా మేడారంలో 'సమ్మక్క- సారక్క' జాతర నేటితో ముగుస్తుంది. ఈ గిరిజన జాతర నేడు కుల, మత, ప్రాంత బేధం లేనిహా సకలజనుల జాతరగా ప్రసిద్ధి చెందింది. వ్యాపార వస్తువుగా చూపిస్తున్న సమాజం ఆదివాసుల నుండి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. మేడారం జాతరకు చత్తీస్ ఘఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, కర్ణాటక రాష్ట్రాలనుండిహాలక్షలాది మంది హాజరు కావడం విశేషం. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా



గిరిజన మంత్రి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఈసారి పర్యావరణహిత జాతరగా నిర్వహించడం విశేషం. విగ్రహారాధన లేని సంప్రదాయ పండుగ. గతంలో దేవాదాయశాఖ గద్దెల ప్రాంగణంలో పసుపు, కుంకుమ, అడవి పూల అలంకరణకు బదులుగా పెయింటు, ప్లాస్టిక్ పూలు, కాకతీయ తోరణాలు, హిందూత్వ చిహ్నాలు వాడినారు. పారేటాకుకు బదులు అరిటాకు భోజనం, ప్రసాదంగా బెల్లం (బంగారం) కాక లడ్డూలు దర్శనమిచ్చాయి. సమ్మక్క, సారక్కలకు కిరీటం, శంకు, కత్తి, డాలు ధరించి జింక, పులిపై ఊరేగుతున్నట్లు చిత్రించడం వంటి సంస్కృతి దర్శనమిచ్చింది.

రెండేళ్లకొకసారి జరిగే ఈ జాతర పూర్వం గిరిజనులకే పరిమితమైనా, నేడు అందరూ ఎల్లవేళలా దర్శించుకోవడంతో గిరిజన కాశీగా వర్ధిల్లుతోంది. ఆదిమకాలంలోనే పరాధీనతను ఒప్పుకోని ఆదివాసులు అరణ్యాలలో కోయరాజ్యాలేర్పరుచుకోవడం, మేడరాజు, పగిడిద్దరాజుల పరిపాలనలో సమ్మక్క, సారక్కలు ధీరవనితలుగా స్మరింపబడటం ఆదివాసుల అస్తిత్వానికి చిహ్నం. ప్రత్యేకించి స్త్రీలను దేవతలుగా పూజించడం బహుజనుల మాతృస్వామ్య కుటుంబాలలోనే ఉంది. అందుకు నిదర్శనంగా పూర్వీకుల లక్షణాలు గల మూలవాసులైన ఆదివాసుల్లో కనిపిస్తాయి. మహిళలను అంగడి సరకుగా, బానిసగా,హొ

దేవతల ఆగమనంలో తూతకొమ్ము శబ్దం కాకుండా తుపాకీ శబ్దం చేయడం అడవి తల్లి ఘోషకు దర్పణం. ఆదివాసీల మౌఖిక సాహిత్యానికి విరుద్ధంగా జాతరలో అన్యమత సంస్కృతి, ప్రచారం వంటివి నిరోధించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. హొఆసియాలోనే ఇది పెద్ద జాతర కాబట్టి ఆధ్యాత్మికంగా, ఆదిశక్తి పీఠంగా భాసిల్లుతున్న మేడారం జాతర విశేషాలను భవిష్యత్ తరాలకు పాఠ్యాంశంగా చేర్చాలి. ఐటిడిఏ, గిరిజన సంక్షేమ శాఖలు ఇప్పటికే గిరిజనులు వాడుతున్న వనమూలికలు, సంప్రదాయ వంగడాలు వంటి ఔషధ ఉత్పత్తులను ప్రచారం చేసి వారి ఆయుర్వేద వైద్యాన్ని ప్రాచుర్యంలోకి తేవాలి. అటవీ జంతువుల రక్షణకు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి. 'నాగోబా' జాతరలో నిర్వహించే 'గిరిజన దర్బార్' వలే మేడారంలోనూ నిర్వహించాలి.

ఆదివాసీలు క్రమంగా సంస్కృతీ హక్కులపై ఆధిపత్యం కోల్పోతున్న సంఘటనలు అనేకం. జాతర నిర్వహణ కోసం ఏర్పాటైన 'ట్రస్టుబోర్డ్' కమిటీలో ఛైర్మన్, ఇద్దరు డైరెక్టర్లు మినహా ఎక్కువ మంది గిరిజనేతరులే ఉండటం ఆక్షేపణీయం. భక్తుల సేవా కార్యక్రమాలలో పనిచేసేందుకు అధికారులు, ఎన్నెసెస్, ఎన్ సిసి సహా ఆదివాసీ వాలంటీర్లకు చోటు కల్పించాలి. జాతర ప్రాంగణంలో అధికారులకు విశ్రాంతి భవనాలు కేటాయించినట్లు గిరిజన వడ్డెలు, కులపెద్దలకు కూడా అవసరం. జాతర జరిగే ఏడాదికి ఆదివాసులు నష్టపోతున్న పంటలకు నష్టపరిహారంహా చెల్లించాలి. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి పర్యావరణ వేత్తలు, సామాజిక వేత్తలు, ఆదివాసీ మేధావులు, ఆదివాసీ రచయితలతో కూడిన కమిటీ వేసి జాతర నిర్వహణ , పర్యవేక్షణలో ముందస్తు ప్రణాళికతో అధికారులకు భాధ్యత అప్పగించాలి. 800 ఏళ్ల చరిత్రగల మేడారంనుహొప్పుడు 'సమ్మక్క,సారక్క ములుగు' జిల్లాగా మార్చడం సబబు. ఆదివాసీ బిడ్డల పరాధీనతకు చరమగీతం పాడి, స్వయంపాలన కోసం పోరాడిన - సమ్మక్క, సారక్కల అస్తిత్వ ప్రతీకలుగా స్వాగత తోరణాలను, ప్రతిమలను ములుగు, వరంగల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. రుద్రమదేవి గుర్తింపులాగే సమ్మక్క, సారక్కల ప్రతిమలను తెలంగాణ వ్యాప్తంగా నిర్మించాలి.హొ

వనదేవతల స్వస్థలాలైన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బయ్యక్కపేట, కన్నెపల్లి, కొండాయి, పూనుగొండ్ల గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలి. జాతర ఆదాయంలో 14 మంది పూజారులకు ఇచ్చే 1/3 వంతు వాటాదనాన్ని పెంచాలి. మిగిలిన జాతర ఆదాయాన్ని ఆదివాసీల సాంప్రదాయక వారసత్వాలను గౌరవించిహా స్థానిక ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికిహా కేటాయించాలి. ఇది రాష్ట్ర పండుగ కాబట్టి ఒకరోజు సాధారణ సెలవు ప్రకటించాలి. ఆదివాసుల సంస్కృతిని, పోరాట పటిమను కొనియాడేలా ప్రభుత్వం వనదేవతల సంస్మరణ కార్యక్రమాలకు, భక్తిభావానికి కూడా ప్రాధాన్యత నివ్వాలి. మేడారం జాతీయ హోదా కంటే ఆదివాసులు సంస్కృతీ, సాంప్రదాయాలతో కూడిన సమగ్రాభివృద్ధిని కల్పించాలి.హొ ఫిబ్రవరి 24తో మేడారం జాతర చివరి ఘట్టం జన దేవతల వనప్రవేశంతో ముగిసింది.



–గుమ్మడి లక్ష్మీనారాయణ
ఆదివాసీ రచయితల వేదిక

## వచ్చే పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ తిరుగులేని శక్తిగా భారత్

**మొదటిపేజీ తరువాయి..**


అదే పరిస్థితి. అక్కడ కూడా వృద్ధి రేటు నత్త నడకన సాగుతోంది. వచ్చే పదేళ్లలో భారత్ ఆరు నుంచి ఎనిమిది శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి చెందిన దేశంగా అవరించబోతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. వచ్చే 10 ఏళ్లలో భారత్ సాక్ష్యమివ్వనున్న అద్భుతమైన వృద్ధికి అనుగుణంగా వ్యాపార, వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందించుకోవాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్. ముంబయిలో జరిగిన '%జ్% ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 2023' కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ, రైసినా డైలాగ్ 2024లో భారతదేశంలో వ్యాపారం చేయవలసిందిగా గ్లోబల్ కంపెనీలను ఆయన ఆహ్వానించారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల నుండి లబ్ది పొందేందుకు ప్రభుత్వం వారికి అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తుందని స్పష్టం చేశారు. భారతదేశాన్ని ప్రపంచానికి బహిరంగ మార్కెట్‌గా అభివర్ణించిన ఆయన ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగంగా సాగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల వల్ల భారత దేశం వేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి పునాది వేయడం జరిగిందన్నారు. రాబోయే ఐదేళ్లలో విద్య, ఆరోగ్యం, సేవ, తయారీ, సాంకేతిక రంగాల అభివృద్ధిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 2027 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని కేంద్ర మంత్రి అశ్విని అంచనా వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగాయన్నారు. గత 9 ఏళ్లలో ఇది 615.73 బిలియన్ డాలర్లకు చేరుకుందని వెల్లడించారు. భారత విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా వేగంగా పెరిగాయన్నారు. ప్రస్తుతం 620.44 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంది. మొత్తంమీద భారతదేశం గ్లోబల్ ఇంజిన్‌కు హబ్‌గా మారే రోజు దగ్గరలోనే ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా భారత్‌పై అంతర్జాతీయ విశ్వాసం అత్యున్నత స్థాయిలో ఉందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ వృద్ధి అంచనా 7 శాతంగా ఉందన్నారు. కానీ వాస్తవానికి, %చీూ% (నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్) ప్రస్తుత సంవత్సరానికి 7.3% చేరుకుందని, అదీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 7.3%గా ఉంటుందన్నారు.

## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

**మొదటిపేజీ తరువాయి..**

ప్రమాదానికి కారణం డ్రైవర్ ఆకాశే.. అయితే నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభ నుంచి వస్తున్నప్పుడు ఆకాష్ కారు నడిపించాడు. అప్పుడూ ఓ వాహనాన్ని తప్పించబోయి.. యాక్సిడెంట్ చేశాడు. అయితే ఈ ప్రమాదానికి ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం . అయితే వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. లాస్య నందిత మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ క్రమంలోనే వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు.. ప్రజాప్రతినిధుల దగ్గర ప్రస్తుతం ఉన్న డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి ఫిట్ నెట్ పరీక్షలు నిర్వహించినున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా మహాలక్ష్మి పథకం కింద కండక్లర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో రెగ్యులర్ గా 44లక్షల ప్రయాణాలు జరిగితే.. ఇప్పుడు 55లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి రూ. 12వేల హామీ ఇచ్చామని మంత్రి పొన్నం గుర్తు చేశారు. దాన్ని ఖచ్చింగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మరో వైపు కులగణనపై అధికారులకు శిక్షణ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిహార్ లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్కరికి 150 ఇండ్లు అప్పజెప్పాలరని పేర్కొన్నారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి.. అధికారులను నియమిస్తామన్నారు. నోడల్ ఆఫీసర్ గా బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఉంటుందన్నారు.

# జనం నుండి వనంలోకి సమ్మక్క



**మొదటిపేజీ తరువాయి..**

సారలమ్మను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి వనప్రవేశం చేయిస్తారు. ఇందుకోసం శనివారం మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర పూజలు జరుగుతాయి. ఈ క్రమంలో అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. మూడురోజుల్లో కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చారని దేవాదాయశాఖ అధికారులు ప్రకటించారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి గ్దదెలపైకి తీసుకొచ్చిన బుధవారం 20 లక్షల మంది దాకా, సమ్మక్కను తీసుకొచ్చిన గురువారం 30 లక్షల మందికిపైగా, శుక్రవారం 50 లక్ష మందికి పైగా మేడారం వచ్చారని వెల్లడించారు. గురువారం నుంచి మేడారం చుట్టూ రెడ్డిగూడెం, ఊరట్టం, నార్లాపూర్, కన్నెపల్లి ఏరియాలన్నీ పూర్తిగా భక్తులతో నిండిపోయాయి. బుధవారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు మేడారం గ్దదెలు నిమిషం కూడా ఖాళీలేకుండా భక్తులతో నిండిపోయి ఉన్నాయి. ఇలా మూడు రోజుల్లో కలిపి సుమారు కోటి మందికి పైగా మేడారానికి వచ్చారని అధికారులు ప్రకటించారు. మహాజాతరకు శనివారం చివరి రోజు కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియ నుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గ్దదెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్ఠించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గ్దదె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నమే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి నుండి గోవిందరాజులను, పూనుగోండ్ల నుంచి పగిడిద్ద రాజును అటవీ మార్గం మీదుగా కాలినడకన మేడారానికి తీసుకువచ్చి గ్దదెలపై ప్రతిష్టిస్తారు. సారలమ్మ సహా వీరిని తీసుకువచ్చే ముగ్గురు వ్డడెలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి గ్దదెలపై ప్రతిష్ఠింపజేస్తారు. రెండోరోజు సమ్మక్క తల్లి సాయంత్రం గ్దదెపైకి వస్తుంది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గ్దదెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గ్దదెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గ్దదెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వ్డడె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గ్దదెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. గ్దదెలపైకి సమ్మక్క-సారమ్మ వనదేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు. ఒడిబియ్యం పోస్తారు. తలనీలాలు సమర్పించుకుంటారు. ఎత్తు బంగారం నైవేద్యాలుగా పెడతారు. మేడారం మహాజాతరలో నాలుగోరోజు సమ్మక్కను చిలుకల గుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవింద రాజును కొండాయికి, పగిడిద్ద రాజును పూనుగొండ్లకు కాలనడకన తీసుకెళ్తారు. ఇలా దేవతలు వన ప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో ఈ క్రతువు ముగుస్తుంది. సమ్మక్క చిలుకల గుట్టపైకి, సారలమ్మ కన్నెపెల్లికి తరలివెళ్ళిన తర్వాత భక్తులు తిరుగు పయనమవుతారు. మళ్ళీ రెండేళ్ళపాటు భక్తులు తల్లుల రాక కోసం వేచి చూస్తుంటారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను జిల్లా సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రమాద స్థలం నుంచి మృతదేహాలను బయటకు తీశారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనపై ప్రత్యక్ష సాక్షులు మాట్లాడుతూ.. ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడడంతో ఒక్కసారిగా అరుపులు వినిపించాయి. ట్రాలీలో ప్రయాణిస్తున్న వారిలో ఎక్కువగా మహిళలు, పిల్లలున్నారు. మృతుల్లో 8 మంది మహిళలు, 7 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను తొలుత జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కొంత మంది భక్తుల పరిస్థితి



విషమంగా ఉండడంతో వారిని మరో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన తర్వాత బాధితుల కుటుంబ సభ్యులు రోదనలతో మిన్నంటాయి. కస్గంజ్ రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే క్షతగాత్రులకు తగు చికిత్స అందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. కస్గంజ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయ విదారకరమని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతిని చెప్పారు. క్షతగాత్రులందరికీ ఉచిత వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగం అధికారులను ఆదేశించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నానని సీఎం యోగి చెప్పారు. ట్రాక్టర్ ట్రాలీలో 30 మంది ప్రయాణిస్తున్నట్లు కస్గంజ్ డీఎం సుధా వర్మ తెలిపారు. 15 మంది చనిపోయారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరికొంత మంది చెరువులో చిక్కుకుపోయి ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది.

## హల్ద్వానీ అల్లర్ల సూత్రధారి అబ్దుల్ మాలిక్ అరెస్ట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24: ఉత్తరాఖండ్ హల్ద్వానీ ప్రాంతంలో ఫిబ్రవరి 8న తీవ్రమైన ఘర్షణలు చోటు చేసుకున్నాయి. నగరంలోని బన్‌భూల్‌పురాలో అక్రమంగా నిర్మించిన మదర్సాను అధికారులు కోర్టు ఆదేశాల మేరకు కూల్చవేస్తున్న తరుణంలో హింస చోటు చేసుకుంది. పోలీసులు, ఇతర అధికారులే టార్గెట్‌గా స్థానికులు విరుచుకుపడ్డారు. పోలీసులను నిర్బంధించి నిప్పు పెట్టే ప్రయత్నం చేయడంతో పాటు వారిపై దాడి చేశారు. పలు వాహనాలకు నిప్పు పెట్టారు. అయితే, ఈ ఘర్షణల్లో వందకు పైగా పోలీసులు గాయపడగా.. ఐదుగురు మరణించారు. ఈ అల్లర్లలో విద్రోహ కోణం ఉందని ఉత్తరాఖండ్ పోలీసులు, అధికారులు చెప్పారు. అప్పటి నుంచి ఈ ఘటనకు పాల్పడిన ప్రధాన సూత్రధారుల కోసం వేట సాగుతోంది. తాజాగా ఈ అల్లర్లకు ప్రధాన సూత్రధారిగా ఉన్న అబ్దుల్ మాలిక్‌కి ఢిల్లీలో అరెస్ట్ చేశారు. సీఎం పుష్కర్ సింగ్ ధామి సర్కార్ ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అల్లర్లకు పాల్పడిన వారిని వేటాడి పట్టుకుంటోంది. హల్ద్వానీ నగరంలోని బన్‌భుల్‌పురా ప్రాంతంలో అల్లర్ల నేపథ్యంలో వారం రోజుల పాటు కర్ఫ్యూని విధించారు. నేరస్తులు ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టి పోకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి, నిందితులను పట్టుకున్నారు. అయితే, ప్రధాన సూత్రధారిగా ఉన్న అబ్దుల్ మాలిక్ కోసం గత కొన్ని రోజులుగా పోలీసులు గాలిస్తున్న క్రమంలో తాజాగా ఢిల్లీలో పట్టుబడ్డాడు. అబ్దుల్ మాలిక్ తరుపు న్యాయవాది అతని కోసం ముందస్తు బెయిల్ అప్లై చేశాడు. గురువారం రోజు నైనిటాల్ ఎస్ఎస్పీ ప్రహ్లాద్ నారాయణ్ మీనా మాట్లాడుతూ.. అబ్దుల్ మాలిక్, అతని భార్య సఫియాతో సహా ఆరుగురిపై నేరపూరిత కుట్రతో పాటు, చనిపోయిన వ్యక్తికి చెందిన అక్రమ ప్లాట్లు, నిర్మాణం, భూమి బదిలీని మోసపూరితంగా ఉపయోగించారని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967